సాక్షి 24|7
అనంతపురం
గురువారం 24-8-2017

మట్టి గణపతిం భజే..

8,9 లో



పర్యావరణ పరిరక్షణకు 'సాక్షి' నడుం బిగించింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలతో కలిగే నష్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మట్టి గణపతిని పూజించి రెట్టింపు పుణ్య ఫలం పొందాలని ఆకాంక్షిస్తోంది. మూగ ప్రాణులకూ జీవించే భాగ్యం కల్పించాలని కోరుతోంది.



బెట్టింగ్ బంగార్రాజు

బెట్టింగ్.. బెట్టింగ్.. బెట్టింగ్. టీ కేఫ్‌లు.. డాబాలు.. బార్ అండ్ రెస్టారెంట్లు.. లాడ్జీల్లో బెట్టింగ్ బంగార్రాజుల హడావుడి కనిపిస్తోంది. ఇండియా.. శ్రీలంక వన్డే మ్యాచ్‌లకు తోడు, నంద్యాల ఉప ఎన్నిక ఫలితంపై బెట్టింగ్ జోరందుకుంది. అధికార.. ప్రతిపక్షాలకు ప్రతిష్టాత్మకంగా మారిన ఈ ఎన్నిక చుట్టూ రాజకీయం చక్కర్లు కొడుతోంది. గెలుపోటములపై ఎవరి లెక్కలు వారేసుకుంటుండగా.. బెట్టింగ్‌రాయుళ్లు తెరపైకి రావడంతో ఫలితం హీటెక్కుతోంది.

- ఉప ఎన్నిక ఫలితంపై జోరుగా బెట్టింగ్
- రంగంలోకి నేతలు, కార్యకర్తలు సహా వ్యాపారులు
- గెలుపోటములపై ఎవరి లెక్కలు వారికి
- పోలింగ్ శాతంతో వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల్లో ఆనందం
- ఈ నెల 28న భవితవ్యం

సాక్షి ప్రతినిధి, అనంతపురం:

అనంతలో నంద్యాల హీట్

ఏ మ్యాచ్ ఎవరు గెలుస్తారు? నంద్యాలపై ఏ పార్టీ జెండా ఎగురుతుంది? ఇప్పుడు జిల్లాలో ఇదే హాట్ టాపిక్. పోలింగ్ సరళి ఆధారంగా బెట్టింగ్‌రాయుళ్లు పందెం కాస్తూ ఫలితానికి ముందే రాజకీయ సునామీ సృష్టించారు. ఇప్పటికే వేళ్లూనుకున్న క్రికెట్ బెట్టింగ్‌ను నిలువరించేందుకు అష్టకష్టాలు పడుతున్న పోలీసు శాఖకు.. తాజాగా నంద్యాల ఫలితంపై విచ్చలవిడిగా సాగుతున్న బెట్టింగ్ రూపంలో సరికొత్త సవాల్ ఎదురవుతోంది. ఈనెల 28న ఎన్నికల కౌంటింగ్ ఉండగా.. ఈ లోపు ఈ బెట్టింగ్ ఫీవర్ మరింతే ముదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



నంద్యాల ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి హఠాన్మరణం నేపథ్యంలో బుధవారం నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, టీడీపీ తరపున భూమా బ్రహ్మానందరెడ్డి బరిలో నిలిచారు. గత ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం భారీగా పెరిగింది. 80శాతం పైగా పోలింగ్ నమోదైంది. ఉప ఎన్నికల ప్రచారంలో ఇరుపార్టీల తరపున 'అనంత'కు చెందిన

- మిగతా 2లో▸

విజయం వరించెను..



అండర్-14 రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ పోటీల్లో అనంత బాలుర జట్టు టైటిల్ దక్కించుకుంది. విశాఖపట్నం జట్టుపై 3-0 తేడాతో విజయం సాధించింది.

వివరాలు 16లో▸

వెబ్ డబ్బు

భూ సమస్యలకు పరిష్కారం చూపాల్సిన వెబ్‌ల్యాండ్ అక్రమార్కులకు ఆదాయవనరుగా మారుతోంది. అక్షర జ్ఞానం లేని రైతులకు రెవెన్యూ అధికారులు చుక్కలు చూపుతున్నారు. ఆన్‌లైన్ నమోదులో లెక్కకు మించిన తప్పులు చేస్తూ.. పల్లెల్లో ఘర్షణలకు కారణమవుతున్నారు. తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న పొలాలు ఇతరుల పేరు మీద ఉండటం చూసి దిక్కుతోచని స్థితిలో పలువురు రైతులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారు.





ఇతని పేరు పోలప్ప. కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామం. తండ్రి గెంజప్ప ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పేరిట 817 సర్వే నంబర్‌లో ఐదెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని తన తల్లి గెంజమ్మ పేరిట మార్చాలని నెల రోజుల క్రితం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. ఇప్పటి వరకు ఆన్‌లైన్ చేయలేదు. ఫలితంగా పంట రుణం కూడా రెన్యూవల్ చేసుకోలేని పరిస్థితి ఉంది.

తప్పుల తడకగా భూ రికార్డులు

ఆన్‌లైన్ దరఖాస్తులు	1,67,263
పెండింగ్	5,384
మంజూరుకు అనుమతి	1,14,926
తిరస్కరణ	46,953

- ఆన్‌లైన్ నమోదులో రెవెన్యూ లీలలు
- వీఆర్వోలు, కంప్యూటర్ ఆపరేటర్ల మిలాఖత్
- దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం
- నెలలు గడుస్తున్నా పెండింగ్‌లోనే దరఖాస్తులు
- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు
- ఘర్షణలు.. ఆత్మహత్యాయత్నాలు

2లో

పోలీసుల అదుపులో గంజాయి విక్రేత

హిందూపురం రూరల్: తూమకుంట పారిశ్రామిక వాడలో గంజాయి విక్రయిస్తున్న భీమప్ప (65)ను బుధవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గతంలో కూడా భీమప్ప గంజాయి విక్రయించేవాడని సమాచారం.

ప్రజల్లో నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించాలి

అనంతపురం సెంట్రల్: పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగించేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు పీఎస్ బాలచందర్ సూచించారు. బుధవారం నగరంలోని పోలీసు శిక్షణ కేంద్రంలో 'సాయి' సంస్థ ఆధ్వర్యంలో 2017 బ్యాచ్‌కు చెందిన శిక్షణాభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. బాలచందర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి పోలీసులకు ఎక్కువ అవకాశముంటుందన్నారు. చట్టపరిధిలో తమకున్న అధికారంతో చక్కగా సేవ చేయాలని ప్రతి పోలీసూ భావించాలన్నారు. అంతేకాకుండా విధులలో నిజాయతీ, నిబద్ధత ఉండాలన్నారు. వృత్తిలో విలువలు పాటిస్తే లక్ష్యాలను చేరుకోగలమని సూచించారు. పీటీసీ ప్రిన్సిపల్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శిక్షకులు జయమ్మ, ఏఓ కిరణ్‌కుమార్, టీచింగ్ ఫ్యాకల్టీలు నగేష్, రాఘవ, సాయి సంస్థ అధ్యక్షులు విజయసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓగా శోభా స్వరూపరాణి

అనంతపురం సిటీ:

జిల్లా పరిషత్ సీఈఓగా శోభా స్వరూప రాణిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాళహస్తి డీటీసీ(డిస్ట్రిక్ట్ ట్రైనీ ఇన్‌స్ట్రక్టర్)గా విధులు నిర్వహిస్తున్న ఆమె పదోన్నతిపై అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించనున్నారు. అంతకు ముందు ఆమె కర్నూలు జిల్లా పంచాయతీ అధికారిగా సేవలందించారు. విధి నిర్వహణలో నిబద్ధత, అంకిత భావంతో పని చేస్తారనే గుర్తింపు ఉంది. మరో రెండు రోజుల్లో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.



విద్య సమాజహితానికి దోహదపడాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రెక్టార్ హెచ్.లజపతిరాయ్

ఎస్కేయూ: ఉన్నత విద్య సమాజహితానికి దోహదపడాలని ఎస్కేయూ రెక్టార్ హెచ్.లజపతిరాయ్ అన్నారు. ఎస్కేయూలోని పాలిమర్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ విభాగంలో బుధవారం 'సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సంస్థలో పాలిమర్ సైన్సెస్ సీనియర్ విద్యార్థులకు ప్రాజెక్ట్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రెక్టార్ మాట్లాడుతూ పాలిమర్ సైన్సెస్ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చునని సూచించారు. రిజిస్ట్రార్ కె.సుధాకర్ బాబు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో దీటుగా రాణించాలంటే ఉద్యోగసాధనకు అవసరమైన అన్ని రకాల నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, వైస్ ప్రిన్సిపాల్ కే.హుస్సేన్ రెడ్డి, పాలిమర్ విభాగాధిపతి సుబ్బారావు, యూజీసీ ఎమిరటర్స్ కే.చౌడోజీరావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించండి

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని సైకియాట్రి వార్డులో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ కమలాకర్‌రెడ్డి సూచించారు. బుధవారం వార్డుకు వెళ్లిన ఆయన బాధితులకు అందుతున్న వైద్యంపై సిబ్బందితో ఆరా తీశారు. కేస్ షీట్‌లను పరిశీలించారు. సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ నర్మద, సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, మల్లికార్జున పాల్గొన్నారు.



స్టాఫ్‌నర్సుతో మాట్లాడుతున్న లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ కమలాకర్‌రెడ్డి

బెట్టింగ్ బంగార్రాజు

▶మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు పాలుపంచుకున్నారు. దీంతో ఎన్నికల సరళి, ఫలితాలపై కర్నూలు జిల్లా నేతలకు ఏస్థాయిలో అవగాహన ఉందో.. ఇంచుమించు అదేస్థాయిలో అనంత నేతలు ఒక అంచనాకు వచ్చారు. ఫలితంగా పోలింగ్‌కు మూడురోజుల ముందు నుంచే ఎన్నికలపై పందేలు కాసేందుకు నేతలతో పాటు అనుచరులు సిద్ధమయ్యారు. బుధవారం పోలింగ్ ముగిసిన తర్వాత బెట్టింగ్ కాస్తా ఊపందుకుంది. ఉప ఎన్నికను ఇరుపార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ రోజా 'నంద్యాల అప్‌డేట్స్'ను ఆసక్తిగా తెలుసుకున్నారు. వీరిలో బెట్టింగ్‌కాసే వారు కూడా అభ్యర్థుల విజయావకాశాలపై తమ పరిధిలోని వారందరితో మాట్లాడి ఓ అభిప్రాయానికి వచ్చి పందెం కాస్తుండటం గమనార్హం.

ఎవరి లెక్క వారిది

నంద్యాల ఉప ఎన్నికలో భారీ పోలింగ్ నమోదు కావడం రాజకీయ వర్గాలు తీవ్ర చర్చకు తావిస్తోంది. భారీ పోలింగ్ వెనుక ప్రభుత్వ వ్యతిరేకత ఉందని.. ఇదే శిల్పా గెలుపును ఖాయం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆయనకు 10–15వేల మెజార్టీతో గెలుపొందవచ్చనే చర్చ జరుగుతోంది. ఆ మేరకు 1:1 లెక్కన పందెం కాస్తున్నారు. 5–10వేల మధ్య మెజార్టీ ఉంటుందనే అంశంపైనా 1:1 బెట్టింగ్ సాగింది. అదేవిధంగా మెజార్టీతో సంబంధం లేకుండా శిల్పా గెలుపుపై 1:2 లెక్కన పందెం పెట్టినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధిస్తారని కూడా టీడీపీ నేతలతో పాటు కొందరు వ్యాపారులు కూడా పందెం కాస్తున్నారు. బ్రహ్మానందరెడ్డిపై పందెం కాసేవారంతా గెలుస్తారని 1:1 లెక్కన బెట్టింగ్ కాస్తున్నారు. మెజార్టీపై ఎవ్వరూ బెటింగ్ నిర్వహించడం లేదు.

మరో ఐదు రోజులు భారీ బెట్టింగ్

ఉప ఎన్నిక ఫలితం 28న వెలువడనుంది. ఈ ఐదు రోజుల్లో బెట్టింగ్ మరింత పెరిగే అవకాశం ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా డబ్బు వెనకేసుకున్న ఓ ఎమ్మెల్యే ఆ పార్టీ గెలుస్తుందని.. ఎంత మంది బెట్టింగ్ కాసినా తీసుకోండని ఓ టీంను సిద్ధం చేశారు. అలాగే ఓ మంత్రి సమీప బంధువు శిల్పా మోహన్‌రెడ్డి గెలుస్తాడని పందేలు తీసుకుంటున్నారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని కొందరు కాంట్రాక్టర్లు కూడా ఇరుపార్టీల అభ్యర్థులపై బెట్టింగ్ కాస్తున్నారు. వీరు అనంతపురంతో పాటు కర్నూలు జిల్లా వాసులతోనూ పందేలు కాస్తున్నారు. మొత్తం మీద ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ.5కోట్ల మేర బెట్టింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 28వ తేదీ నాటికి ఈ మొత్తం రూ.60–70కోట్లకు చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం.

వెబ్ డబ్బు

అనంతపురం అర్బన్:

రెవెన్యూ శాఖ అవినీతికి చిరునామాగా మారుతోంది. పారదర్శకంగా వ్యవహరించాల్సిన అధికారులు కొందరు అందినంతా దోచుకుంటున్నారు. వెబ్‌ల్యాండ్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. పలువురు తహసీల్దార్లు.. వీఆర్వోలు.. కంప్యూటర్ ఆపరేటర్లు కుమ్మక్కై భూ విస్తీర్ణంతో పాటు యజమాని పేర్లనే మార్చేస్తున్నారు. ఒకరి భూమిని మరొకరి పేరిట 1–బీ, అడంగల్ సృష్టిస్తున్నారు. సమస్య పరిష్కరించాలని బాధితులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయడమే తప్పిస్తే ఫలితం లేకపోతోంది. తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వీఆర్వో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నట్లు చర్చ జరుగుతోంది. ఈ-పట్టాదారు పాసు పుస్తకం జారీకి రూ.10వేల నుంచి రూ.15వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. పాసు పుస్తకంలో తప్పుల సవరణకు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు గుంజుతున్నట్లు తెలుస్తోంది. ఇతనిపై ఇటీవల కొందరు బాధితులు డీఆర్వోకు సైతం ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు.

తహసీల్దార్, ఆర్ఐలదీ అదే తంతు

కొన్ని మండలాల్లో తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పెద్ద ఎత్తున్న అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఇష్టానుసారంగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చేస్తున్నారు. ప్రభుత్వ భూములకు కూడా పట్టాలు మంజూరు చేస్తున్నారు. వంకలు, వాగు స్థలాల్లో పట్టాలు ఇవ్వడంపై నిషేధం ఉన్నా ఖాతరు చేయని పరిస్థితి ఉంది. శింగనమల తహసీల్దార్(ఇటీవల బదిలీ అయ్యారు) అక్రమాలకు పాల్పడ్డారంటూ డీఆర్‌ఓ సి.మల్లీశ్వరి దేవికి ఆ మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు రెండు సార్లు, జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణికి ఒకసారి ఆధారాలు సహా ఫిర్యాదు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

దరఖాస్తులు, అర్జీలు పెండింగ్‌లో..

భూముల వివరాలు తప్పుగా ఉన్నాయని, సరిచేయాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా, అర్జీలు ఇచ్చినా పరిష్కారం కావట్లేదు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో 7,432 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 3,494 పరిష్కరించారు. 3,538 పెండింగ్‌లో ఉన్నాయి.



కుందుర్పి మండలం శిరిమజ్జనపల్లికి చెందిన సన్నీరప్పకు సర్వే నంబర్లు 1,3–2లో 3.50 ఎకరాల భూమి(ఖాతా నంబర్ 1214) ఉంది. ఆరు నెలల క్రితం ఇదే ఖాతాలో మరో రైతు భూమి వివరాలు నమోదయ్యాయి. మూడు నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోతోంది.



పూజారి పోతన్న స్వగ్రామం బెళుగుప్ప మండలం గంగవరం. మే 6, 1987లో ఎర్రిస్వామి నుంచి సర్వే నం.80, 82లో 7.38 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. జూన్ 26, 2015లో రెవెన్యూ అధికారులు ఆ భూమిని ఆన్‌లైన్ కూడా చేశారు. అయితే ఈనెల 7న వెబ్‌ల్యాండ్ తీయించగా.. ఆ భూమి గంగవరం గ్రామానికి చెందిన శ్రీకాంత్ పేరు మీద ఉన్నట్లు వచ్చింది. వీఆర్వోను నిలదీయగా.. పొరపాటు జరిగిందని, త్వరలోనే మార్పు చేస్తామని చెప్పడం గమనార్హం.

పరిష్కారానికి చర్యలు



భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాం. అందులో భాగంగా రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం జిల్లాలో కొనసాగుతోంది. అందులో వచ్చిన సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. గతంలో మాదిరి కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా కాకుండా, వచ్చిన సమస్యల్లో ఏది ఎవరు చేయాలనేది మండలం వారీగా ఒక ఆర్డర్‌లో ఉంచి పరిష్కరిస్తాం.

– టి.కె.రమామణి, జాయింట్ కలెక్టర్

మూడు విడతల రుణమాఫీని ఒకేసారి అమలు చేయాలి

అనంతపురం అర్బన్: జిల్లాలో పంట రుణాలమాఫీకి అర్హులుగా తేల్చిన 8,08,722 మంది రైతులకు చెల్లించాల్సిన మూడు విడతల రుణమాఫీ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి ఒకేసారి జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో రాంభూపాల్ మాట్లాడారు. ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలను 1.12 లక్షల క్వింటాళ్లు అవసరం కాగా ఇప్పటి వరకు 13 వేల క్వింటాళ్లు మాత్రమే వచ్చాయని, అవసరానికి సరిపడా విత్తనాలు తెప్పించాలని, ఉపాధి కూలీలకు గత 13 వారాలుగా బకాయి పడిన 85.51 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర కార్యదర్శి నాగేంద్రకుమార్, నాయకులు బీహెచ్‌రాయుడు, రామాంజనేయులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

శాంతిభద్రతలు బాగుంటేనే పరిశ్రమలు


సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

- నేర, రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మారుద్దాం
- ఎస్పీ అశోక్‌కుమార్

గుంతకల్లు టౌన్: జిల్లాలో శాంతిభద్రతలు బాగుంటేనే పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకొస్తారని, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. ప్రజల సహకారంతో నేర, రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా 'అనంత'ను మారుద్దామని పిలుపునిచ్చారు. గుంతకల్లు పట్టణంలోని 15 ట్రాఫిక్ జంక్షన్లలో ఏర్పాటు చేయదలచిన సీసీ కెమెరాలు, సీసీ టీవీలను ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌తో కలిసి ఎస్పీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయం ఎదుట మెయిన్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన సభలో ఎస్పీ మాట్లాడారు. నేరాల నియంత్రణ, అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు సీసీ కెమెరాలు పోలీసుల నేర పరిశోధనకు సహకరిస్తాయన్నారు. అందువల్ల జిల్లాలోని పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రభుత్వం వెయ్యి కెమెరాలను మంజూరు చేసిందన్నారు. దాతలు, ప్రజల సహకారంతో మరిన్ని సీసీ కెమెరాలను కొనుగోలు చేసి జిల్లాను నిఘా నేత్రాలలో ఉంచాలనుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాళం వేసిన ఇళ్లల్లో చోరీల నియంత్రణకు ఏపీ పోలీస్ ఎల్‌హెచ్ఎంఎస్(లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)ను ఆవిష్కరించిందని, ఈ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. గుంతకల్లు, తాడిపత్రి పట్టణాల్లో ట్రాఫిక్ పీఎస్‌ల ఏర్పాటు కోసం డీజీపీని కోరుతామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్‌రావు, అర్బన్ సీఐ పి.రాజా, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్‌గౌడ్, ఆస్పత్రి కమిటీ చైర్మన్ ఇ.చంద్రశేఖర్‌రావు, ఎస్‌ఐలు, వివిధ కాలేజీల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూళ్లు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : ఎస్పీ

జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను ఆయా డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు దత్తత తీసుకుని వాటిలో మౌలిక వసతుల కల్పన చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ అశోక్‌కుమార్ చెప్పారు. మోదినాబాద్‌లో లాల్‌బహదూర్ మునిసిపల్ స్కూల్‌ను దత్తత తీసుకుని కార్పొరేట్ స్కూల్‌గా తీర్చిదిద్దిన ఎస్‌ఐ నగేష్‌బాబు, పోలీసు సిబ్బంది ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులిచ్చారు.

గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య


గుర్తుతెలియని మృతదేహం

అనంతపురం న్యూసిటీ: నగరంలోని లెక్చరర్స్ కాలనీ సమీపాన రైల్వే ట్రాక్‌పై ఓ గుర్తు తెలియని యువకుడు బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మొండెం నుంచి వేరుపడిన తల ఛిద్రమైంది. గుర్తుపట్టడానికి వీలులేకుండా ఉంది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు వంగపూత రంగు గీతల చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. అతని వద్ద ఎటువంటి ఆధారాలూ లభించలేదు. వివరాల కోసం రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, లేదా 08554–245433 నంబర్‌కు తెలపాలని హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి

భర్తే చంపాడని మృతురాలి తండ్రి ఆరోపణ


మృతి చెందిన లీలావతిబాయి

అనంతపురం సెంట్రల్: నగరంలో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితురాలి తల్లిదండ్రులకు సమాచారం అందించకుండానే త్రీటౌన్ పోలీసులు అర్ధరాత్రి కేసు నమోదు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. బాధితురాలి తండ్రి డిల్లీరావు కథనం మేరకు... నగరంలోని లెక్చరర్స్ కాలనీలో నివాసముంటున్న లీలావతిబాయి(45), ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు దంపతులు. వీరికి డిగ్రీ చదివే కుమార్తె ఉంది. భార్యాభర్తల మధ్య కొన్నేళ్లుగా మనస్పర్థలు ఉన్నాయి. గతంలో పలుమార్లు భర్తతో విభేదించి లీలావతిబాయి పుట్టింటికి వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని విషయాల్లో ఆమెను భర్త హింసించేవాడని బంధువులు ఆరోపిస్తున్నారు. ఆమెను చూసేందుకు ఇంటికి వస్తే కొట్టి పంపించేవాడని కన్నీటి పర్యంతమయ్యారు. మంగళవారం సాయంత్రం లీలావతిబాయి చనిపోతే తల్లిదండ్రులకు గానీ, మీడియాకు గానీ సమాచారం అందించలేదు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో తమకు ఇష్టమైన వ్యక్తులు చనిపోయారని, పుట్టింటి వారు ఆదరించడం లేదని మనస్థాపంతో లీలావతిబాయి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారని ఆమె తండ్రి ఢిల్లీరావు ఆవేదన వ్యక్తం చేశారు. తమ అల్లుడే చంపి ఉంటాడని అనుమానాలు వ్యక్తం చేశారు. తన చిన్న కుమారున్ని లోబరుచుకుని పోలీసుల సహకారంతో కేసును తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

జాతరకొచ్చి కానరాని లోకాలకు..

- ఎదురెదురుగా ఢీకొన్న బైక్‌లు
- యువకుడు దుర్మరణం
- మరో ముగ్గురికి గాయాలు

మరికొన్ని గంటల్లో గంజుకుంటమ్మ (మారెమ్మ) జాతర సంబరంగా జరుపుకోవాల్సి ఉంది. ఇల్లంతా బంధువులతో నిండిపోయింది. ఇంతలో పిడుగులాంటి వార్త. రోడ్డు ప్రమాదంలో ఆ కుటుంబ సభ్యుడు ఒకరు దుర్మరణం చెందారు. జాతరకొచ్చి కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబంలో విషాదం అలముకుంది. దేవుడా.. ఎంత పని చేశావయ్యా అంటూ మృతుడి తల్లిదండ్రులు, సోదరీమణులు విలపించారు.


సంఘటనా స్థలంలో బొజ్జన్న మృతదేహం

కళ్యాణదుర్గం: ఎర్రంపల్లి గేటు వద్ద బుధవారం వేగంగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కుర్లపల్లికి చెందిన బొజ్జన్న (25) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే ప్రమాదంలో కుర్లపల్లికి చెందిన శిల్ప, కామక్కపల్లికి చెందిన నరసింహులు, కంబదూరుకు చెందిన నారాయణస్వామిలు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. కుర్లపల్లికి చెందిన అగులూరప్ప, రామలక్ష్మమ్మ దంపతులకు కుమారుడు బొజ్జన్నతోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బొజ్జన్న ఎనిమిదేళ్లుగా బెంగళూరులో తన చిన్నాన్న గోవిందు వద్ద ఫ్లెక్సీల ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తున్నాడు. మారెమ్మ జాతర కోసం మంగళవారం స్వగ్రామానికి వచ్చాడు. పండుగ పనులలో భాగంగా బుధవారం తనబంధువు అయిన హనుమంతప్ప కూతురు శిల్పతో కలిసి ద్విచక్రవాహనం (స్పోర్ట్స్ బైక్)లో స్వగ్రామం నుంచి కళ్యాణదుర్గానికి బయల్దేరాడు. కంబదూరుకు చెందిన నారాయణస్వామి తన మిత్రుడైన కామక్కపల్లికి చెందిన నరసింహులును ద్విచక్రవాహనంలో ఎక్కించుకుని కళ్యాణదుర్గం నుంచి స్వగ్రామానికి వస్తున్నాడు. కళ్యాణదుర్గం – కంబదూరు ప్రధాన రహదారిలో ఎర్రంపల్లి గేటు సమీపంలో రెండు ద్విచక్రవాహనాలూ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బొజ్జన్న అక్కడికక్కడే మృతి చెందాడు. శిల్ప తలకు బలమైన గాయమైంది. నారాయణస్వామి తలకు రక్త గాయాలవగా.. నరసింహులుకు ఎడమకాలు విరిగిపోయింది. ముగ్గురినీ కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తీసుకెళ్లారు. కాగా నారాయణస్వామి, శిల్పల పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ప్రమాదానికి అతి వేగమే కారణమని పోలీసులు భావిస్తున్నారు. టౌన్ ఎస్‌ఐ శంకర్‌రెడ్డి కేసు దర్యాప్తుచేస్తున్నారు.

అమ్మా..మన్నించు..!

- వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణికి తప్పని వేదన
- సర్వజనాస్పత్రి ఎదుట రోడ్డుమీదే మగబిడ్డ జననం


రోడ్డుపై బిడ్డకు జన్మనిచ్చి వేదన పడుతున్న సునీత, అనంతరం తల్లీబిడ్డను స్ట్రెచర్‌పై ఆస్పత్రిలోకి తీసుకొస్తున్న దృశ్యం

అనంతపురం మెడికల్: నవ మాసాలు బిడ్డను మోసిన ఆ తల్లికి సర్వజనాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో 'ప్రసవ వేదన' తప్పలేదు. ఒక రోజు ముందుగానే వైద్య చికిత్సకు వచ్చినా ప్రసవాన్ని అంచనా వేయలేకపోయారు. తీరా ఇంటికి వెళ్లిన తర్వాత రాత్రి గడిచింది. తెల్లవారుజామునే వెన్ను విరిగే పురిటి నొప్పులు రావడంతో భరించలేకపోయింది. ప్రసవం కోసం వస్తుండగానే రోడ్డుపైనే ప్రసవించింది. వివరాల్లోకి వెళితే.. అనంతపురంలోని ఐదో రోడ్డులో నివాసముంటున్న సునీత, ఆది భార్యాభర్తలు. వీరికి మూడేళ్ల కుమార్తె ఉంది. సునీత రెండో సారి గర్భందాల్చినప్పటి నుంచి ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో చికిత్స తీసుకుంది. 22వ తేదీనే (మంగళవారం) ఉదయం డెలివరీ అవుతానేమోనని అనుమానం రావడంతో సర్వజనాస్పత్రికి వచ్చి ఓపీలో చూపించుకుంది. ఆమెను పరీక్షించిన వైద్యురాలు వారం తర్వాత ప్రసవం కావచ్చని తెలిపారు. దీంతో సునీత ఇంటికి వెళ్లిపోయింది. తీరా బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు నొప్పులు అధికమయ్యాయి. హుటాహుటిన కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో సర్వజనాస్పత్రికి బయల్దేరింది. మునిసిపల్ అతిథిగృహం ఎదురుగా ఉన్న గేట్ వద్దకు వచ్చి ఆటోను నిలబెట్టి దిగగా క్షణాల్లో ప్రసవం జరిగిపోయింది. ఆందోళన పడిన కుటుంబ సభ్యులు వెంటనే ఏఎంసీకి, లేబర్ వార్డుకు పరుగు తీశారు. లేబర్ వార్డు వద్ద నుంచి ఓ ఎఫ్ఎన్ఓ, పారిశుద్ధ్య కార్మికురాలు వచ్చి రోడ్డు మీద బెడ్‌షీట్‌ను చుట్టి బొడ్డు తాడును తొలగించారు. అప్పటికే ఆటో డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో ఆస్పత్రిలోకి వచ్చేందుకు వారు ఇబ్బంది పడ్డారు. గ్రిల్ గేట్ ఉండడంతో అలాగే కష్టపడి లోపలికి వచ్చారు. ప్రస్తుతం పోస్ట్‌నేటల్ వార్డులో తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

కురుబల కుల గురువు పంపాపతి స్వామి కన్నుమూత


వడియార్ పంపాపతి స్వామి (ఫైల్)

బొమ్మనహాళ్: కర్ణాటక సంగీత విద్వాంసులు, కురుబల కులగురువు వడియార్ పంపాపతి స్వామి (105) కన్నుమూశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో కురుబ సమాజానికి విశేషమైన సేవలందించిన ఈయన బొమ్మనహాళ్ మండలం గోవిందవాడలోని తన స్వగృహంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాటిల్ వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాయదుర్గం రూరల్ మండల కన్వీనర్ హనుమంతు, బొమ్మనహాళ్ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు కృష్ణమీన, గోవిందవాడ మాజీ సర్పంచ్ గురురాజ్ గౌడ్, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఎల్.దేవేంద్ర, ఎంపీటీసీ సురేష్‌స్వామి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను తమ సానుభూతి తెలియజేశారు. గురువారం పంపాపతి స్వామి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

వీఆర్‌ఓ నిర్బంధం

బెళుగుప్ప: తన భూమిని ఆన్‌లైన్‌లో మరొకరి పేరుమీద చూపారని ఆగ్రహిస్తూ మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన ఓ రైతు, గ్రామస్తులతో కలిసి బుధవారం సాయంత్రం వీఆర్‌ఓ గంగన్నను నిర్బంధించాడు. వివరాల్లోకి వెళితే...గ్రామంలోని సర్వే నంబర్ 80లో పోతన్నకు 6.70 ఎకరాలు, సర్వే నంబర్ 227, 228లలో నాగరాజుకు 1.10 ఎకరాల భూమి ఉంది. అయితే ఆన్‌లైన్‌లో భూమి వివరాలు లేకపోవడంతో సదరు రైతులు రెండేళ్ల క్రితం వీఆర్‌ఓకు దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించలేదు. పైగా పోతన్నకు చెందిన భూమి మాత్రం గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతిపరుడైన శ్రీకాంత్, ఆయన కుటుంబసభ్యుల పేరు మీద ఉండటాన్ని పోతన్న గమనించాడు. అంతేకాకుండా తన భూమిపై శ్రీకాంత్ కుటుంబసభ్యులు గంగవరం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రూ.1.50 లక్షల రుణం కూడా పొందారని నిర్ధారించుకున్నాడు. ఈక్రమంలోనే విషయం బయటికి పొక్కడంతో శ్రీకాంత్ గుట్టుచప్పుడు కాకుండా బ్యాంకు రుణం మొత్తం చెల్లించారని బాధిత రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం గ్రామానికి వచ్చిన వీఆర్‌ఓ గంగన్నను బాధిత రైతులు పోతన్న, నాగరాజులు గ్రామానికి చెందిన మరికొంతమంది రైతులతో కలసి మూడు గంటల పాటు నిర్బంధించారు. వీఆర్‌ఓ ప్రమేయంతోనే రైతులకు అన్యాయం జరుగుతోందని, ఇలాంటి వారికి గుణపాఠం చెప్పాలని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న గ్రామపెద్దలు రైతులకు సర్దిచెప్పి వీఆర్‌ఓపై డీఎస్పీ వెంకటరమణకి ఫిర్యాదు చేద్దామని సూచించడంతో పాటు రైతులనుతీసుకుని కళ్యాణదుర్గం వెళ్లారు. ఈ ఘటనపై వీఆర్‌ఓ గంగన్న స్పందిస్తూ, ఆన్‌లైన్ జరిగిన తప్పిదాన్ని ఉన్నతాధికారులకు వివరించి రైతులకు న్యాయం చేస్తానన్నారు.



గంగవరంలో రచ్చకట్ట వద్ద వీఆర్‌ఓ గంగన్నను నిర్బంధించిన రైతులు (చిత్రంలో కుడి వైపు నుండి మొదటి వ్యక్తి)

అది సాధారణ కేసు

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి



అనంతపురం: నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ వర్గాలు, ప్రజలను అశాంతికి గురిచేశారని, ఎన్నికల ప్రవర్తనా నియామవళి ఉల్లంఘించారనే అభియోగంపై నమోదు చేసిన కేసు సాధారణ కేసేనని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సదరు కేసు భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 188 (ఎన్నికల నియామవళి ఉల్లంఘించడం), 504 (రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి అశాంతిని సృష్టించడం), 506 (భయభ్రాంతులకు గురి చేయడం), ప్రజా ప్రతినిధుల చట్టంలోని సెక్షన్ 125 (ఎన్నికల్లో వివిధ వర్గాల మధ్య శత్రుత్వం సృష్టించడం) నమోదు చేసినట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇలాంటి కేసులు సర్వసాధారణమన్నారు. తమను భయభ్రాంతులకు గురిచేశారని నంద్యాల నియోజకవర్గంలోని ఓటర్లు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై గానీ, వైఎస్సార్ సీపీ నాయకులపై గాని ఏ పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేయలేదన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసులన్నీ బెయిలు లభించేవేనన్నారు. మంత్రులు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి టీడీపీకి ఓట్లు వేయించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసినా వారిపై ఎలాంటి కేసులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

టెక్స్‌టైల్ పార్కు అభివృద్ధికి కృషి

చేనేత, జౌళి శాఖ ఏడీ పవన్‌కుమార్

అనంతపురం సప్తగిరి సర్కిల్: రాయదుర్గంలోని టైక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామనీ, అందులో భాగంగానే సౌకర్యాలను మెరుగు పరుస్తున్నమని చేనేత, జౌళి శాఖ ఏడీ పవన్‌కుమార్ తెలిపారు. టెక్స్‌టైల్ పార్కులో 53 మందికి యూనిట్లను మంజూరు చేశామన్నారు. ఈ నెల 19న సహస్ర అపెరల్స్ అనే కొత్త యూనిట్‌ను కూడా ప్రారంభించామన్నారు. వచ్చేనెలలో మరో యూనిట్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. టెక్స్‌టైల్ పార్కులో 40 అడుగుల రోడ్డు ఏర్పాటుకు బుధవారం సర్వే చేయించామన్నారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీ ప్రకారం 40 అడుగుల రోడ్డు ఉంటేనే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయన్న నిబంధన మేరకు ఆ ప్రాంతంలో భూమిని రైతులతో కొనుగోలు చేసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పరిశ్రమల స్థాపనకు ఎలాంటి అడ్డంకులు లేవన్నారు.

7 నుంచి గోరంట్లలో జాతీయ సదస్సు

తిరుపతి సిటీ: అనంతపురం జిల్లా గోరంట్లలోని ఎస్‌ఎల్‌ఎన్ ఫంక్షన్ హాలులో సెప్టెంబర్ 7, 8 తేదీల్లో శ్రీకృష్ణ దేవరాయల సాహితీ వైభవంపై జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మైనాస్వామి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించినవారిలో శ్రీకృష్ణదేవరాయలు అనంతపురం జిల్లా గోరంట్లలో ఎక్కువ కాలం విడిది చేసనట్లు సాహితీ కారులు, పురాణావల్ల తెలుస్తోందన్నారు. స్వయంగా కవి అయిన కృష్ణదేవరాయలు సాహితీ సమరాంగణ సార్వభౌముడనే ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. అందువల్లే శ్రీకృష్ణ దేవరాయల సాహితీ వైభవంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ సదస్సుకు ప్రవేశ రుసుము లేదని, ఇప్పటికే చాలామంది పరిశోధన పత్రాలను సమర్పించారని తెలిపారు. సాహితీ సదస్సులో సాహితీ ప్రియులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ
రూ.50 గదులు	–7 ఖాళీ
రూ.100 గదులు	–15 ఖాళీ
రూ.500 గదులు	–5 ఖాళీ

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ
వసంతోత్సవం	–150 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	–200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : – తిరుప్పావడ

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి గురువారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటలనుండి యదావిధిగా పూజల కొనసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

35.4°/24.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్




మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం టౌన్- మున్వర్‌బాషా : 9010311197
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990



ఆ కాలనీలంటే.. అధికారులకు చిన్నచూపు !

అనంతపురం రూరల్:

తాగేందుకు నీరు లేవు.. నడిచేందుకు రహదారులు అసలే లేవు.. విద్యుత్ స్తంభాలున్నా లైట్లు మాత్రం వెలగవు.. సమస్యలతో సావాసం వారికి నిత్యకృత్యం. ఎన్నిసార్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాథులు లేరు. ఇదీ... అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలోని ధర్మభిక్షం, ఎన్ఆర్ కాలనీల దుస్థితి.



ఎన్ఆర్ కాలనీలో రహదారి ఇలా..

ముఖ్యంగా ఆయా కాలనీల్లో తాగునీరు సరఫరా చేయడంలో అధికారయంత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటున్నారు.. స్థానికులు. దీంతో ప్రతి రోజు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రూ.10 చెల్లించి తాగునీటిని కొనుగోలు చేసుకుని దాహార్తిని తీర్చుకుంటున్నామని వాపోతున్నారు. అలాగే కాలనీ చుట్టూ ముళ్ల పొదలు ఉండటంతో విష పురుగుల బెడద అధికంగా ఉందంటున్నారు. చీకటి పడకనే ఇళ్లకు చేరుకోవాలని.. లేకుంటే కనీసం వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీకి మౌళిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటిని కొంటున్నాం ..



తాగునీరు కాలనీకి సరఫరా కాక నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా నిత్యం బిందె నీటిని రూ.10 చెల్లించి కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నాం. వెంటనే అధికారులు స్పందించి మౌళిక వసతులు కల్పించాలి.

– పోలక్క, కాలనీ వాసి

తపాలా ఉద్యోగుల నిరసన

అనంతపురం రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తపాలా శాఖలోని పీ3, పీ4 ఉద్యోగులు ప్రధాన తపాలా కార్యాలయం ముందు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ నివేదికలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుని అమలు చేయాలన్నారు. తపాలా ఉద్యోగ సంఘం నాయకులు నాగేశ్వర్, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, రాఘవేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలుంటే మా దృష్టికి తెండి

అనంతపురం టౌన్: జిల్లాలో పండ్ల తోటల పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించి సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని డ్వామా పీడీ నాగభూషణం, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఏపీడీలు, ఏపీఓలు, డ్వామా, డీఆర్‌డీఏ సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ ఏడాది వెయ్యి కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్, ఆరు వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకాన్ని డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు చెప్పారు.

కమర్షియల్ కాంప్లెక్స్‌లకు నోటీసులు

అనంతపురం న్యూసిటీ: సుభాష్‌రోడ్డులోని 20 కమర్షియల్ కాంప్లెక్స్‌లకు నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీసులు బుధవారం నోటీసులు జారీ చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా కమిషనర్ పీవీవీఎస్ మూర్తి, డీఎస్పీ నర్సింగప్ప సాయంత్రం 6 గంటల సమయంలో సుభాష్‌రోడ్డు వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్లార్‌లో పార్కింగ్ చేయకుండా నడిరోడ్డుపై ఏవిధంగా వాహనాలు నిలిపారని ప్రశ్నించారు. దీంతో షాపు నిర్వాహకులు తాము యజమానులు కాదని తప్పించుకునే ప్రయత్నం చేశారు. గ్రౌండ్‌ఫ్లోర్లలో షాపింగ్ నిర్వహణ చేసే వారికి యజమాని పేరుపై నోటీసులు జారీ చేశారు. టీపీఓ మునిచంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మీనారాయణ ఉన్నారు.

పర్వతారోహకుడికి సన్మానం

అనంతపురం కల్చరల్: దక్షిణాఫ్రికాలోని కిలి మంజారోను అధిరోహించిన పర్వతారోహకుడు బెస్త ఉపేంద్రను బుధవారం స్థానిక కోర్టురోడ్డులోని మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గొడుగు నాగరాజు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బెస్త వెంగముని, వెంకటప్ప, నారాయణమూర్తి, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వినాయక విగ్రహాల పంపిణీ

అనంతపురం కల్చరల్: విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు స్థానిక మొదటిరోడ్డులోని కాశీవిశ్వేశ్వరాలయంలో ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు వీహెచ్‌పీ నాయకులు శ్యామసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కాలుష్య నివారణ మండలి నేతృత్వంలో స్థానిక కృష్ణకళామందిరంలో ఉదయం మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు సలీంమాలిక్ తెలిపారు.

నేటి విత్తన పంపిణీ గ్రామాలివే

అనంతపురం రూరల్: ప్రత్యామ్నాయ విత్తనాలను గురువారం రూరల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి, ఇటుకులపల్లి, చియ్యేడు, మన్నీల రెవెన్యూ గ్రామాల రైతులకు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వాసుప్రకాష్ తెలిపారు. విత్తనాలకు వచ్చే రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పుస్తకం తీసుకుని అనంతపురంలోని డీసీఎంఎస్ కార్యాలయానికి రావాలని కోరారు.

కార్పొరేటర్‌కు అంతిమ వీడ్కోలు

అనంతపురం న్యూసిటీ: 34వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ ఆర్ నరసింహులు(69)కు పార్టీ శ్రేణులు అంతిమ సంస్కారాలు బుధవారం పూర్తయ్యాయి. ఉదయం ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్నతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగరాధ్యక్షులు రంగంపేట గోపాల్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట మధు, కార్పొరేటర్లు హిమబిందు, గూడూరు మల్లికార్జున, బాలాంజనేయులు నివాళులర్పించారు. ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ ఓ మంచి వ్యక్తిని పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల హామీతో ఆందోళన విరమణ



హౌస్‌సర్జన్లతో మాట్లాడుతున్న ఆర్ఎంఓ డాక్టర్ లలిత, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఆర్ఎంఓ శివకుమార్

అనంతపురం మెడికల్: స్టైఫండ్ కోసం ఆందోళన బాట పట్టిన హౌస్‌సర్జన్లు అధికారుల హామీతో శాంతించారు. అయితే గురువారం సాయంత్రంలోగా సమస్య పరిష్కారం కాకపోతే విధుల బహిష్కరణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నెలల స్టైఫండ్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సర్వజనాస్పత్రిలోని హౌస్‌సర్జన్లు విధులు బహిష్కరించిన విషయం తెలిసిందే. దీంతో ఓపీ, వార్డుల్లో వైద్య సేవలు స్తంభించాయి. బుధవారం కూడా విధులు బహిష్కరించి ఓపీ బ్లాక్ ఎదుట బైఠాయించారు. దీంతో ఆర్ఎంఓ డాక్టర్ లలిత, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ శివకుమార్, ఛాతీ వైద్య నిపుణుడు డాక్టర్ రామస్వామి, ఏఓ గౌస్‌ఖాన్‌లు వచ్చారు. అప్పటికే ఉదయం 11 గంటలవుతుండగా రోగులను దృష్టిలో పెట్టుకుని ఆందోళన విరమించాలని కోరారు. బిల్లుల సమస్య పరిష్కారం అయిందని, గురువారం సాయంత్రంలోగా ఖాతాల్లో డబ్బులు పడతాయని చెప్పారు. అనంతరం హౌస్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సైఫ్‌ఖాన్‌తో పాటు కొందరు హౌస్‌సర్జన్లు ఆర్ఎంఓ చాంబర్‌కు వెళ్లి స్టైఫండ్ విషయమై చర్చించారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వడంతో శాంతించి విధుల్లో చేరారు.

అర్ధరాత్రి బయటకు ఎలా పంపుతారు ?

ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన యశ్వంత్ తల్లిదండ్రులు



ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావుతో మాట్లాడుతున్న యశ్వంత్ తల్లిదండ్రులు

అనంతపురం మెడికల్: ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ నుంచి తమ కుమారుడు అర్ధరాత్రి దాటాక బయటకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకోలేకపోయారని యశ్వంత్ తల్లిదండ్రులు చంద్రశేఖర్, సుమతి ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావును ప్రశ్నించారు. కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న యశ్వంత్ ఈనెల 17న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. బుధవారం కళాశాలకు వచ్చిన కుటుంబ సభ్యులు ప్రిన్సిపాల్‌ను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనను తలుచుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎంతో గారాబంగా పెంచుకున్న కొడుకు అర్ధంతరంగా తనువు చాలిస్తాడని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యశ్వంత్ మృతిలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కూడా ఉందన్నారు. అర్ధరాత్రి దాటాక విద్యార్థులు బయటకు వెళ్తుంటే పర్యవేక్షించాల్సిన వారు ఏం చేస్తున్నారని అడిగారు. వార్డెన్, సెక్యూరిటీ గార్డులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అప్పుడే అతడిని వారించి ఉంటే ఇప్పుడు కడుపుకోత మిగిలేది కాదన్నారు. మెస్ బిల్లులు చెల్లించని కారణంగా బయట హోటళ్లకు వెళ్లాల్సి వస్తుందంటే బైక్ కొనిచ్చామని, అది కూడా తమ తప్పయిందని ఆవేదన చెందారు. కళాశాలలో ఇంకా ర్యాగింగ్ జరుగుతోందని ఆరోపించారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే మరికొంత మంది అఘాయిత్యాలకు పాల్పడుతారన్నారు.

ప్రథమ వర్ధంతి
మీరు మా నుంచి దూరమై
ఒక సంవత్సరము
గడిచిననూ
మేము మిమ్ములను
మరవలేక పోతున్నాము.
బాధాతప్త హృదయాలతో...



కీ॥శే॥ కె. సుజాతమ్మ
M.A. (History)
టీచర్, అనంతపురము
జననం: 01-07-1960, మరణం: 24-08-2016

భర్త :
Dr. K. శ్రీరామిరెడ్డి
Rtd. Reader in Telugu

కుమారులు : కోడళ్లు :
K. శ్రీధర్‌రెడ్డి – K. అనిత
K. శ్రీకాంత్ రెడ్డి – K. శ్వేత
K. శ్రీనాథ్‌రెడ్డి (నాని) – K. చందన

మనవరాలు : K. వర్ణిక రెడ్డి
మనవళ్లు : K. శ్రీష్‌నందన్, K. చేతన్, K. నితీష్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
9912220718

ఔట్ సోర్సింగ్!

- డిపాజిట్లు , పీఎఫ్ నష్టపోయిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
- వర్సిటీ చెల్లింపులకు, అందించే జీతాలకు పొంతన కుదరని వైనం
- స్వాహా చేసి ఉడాయించిన ఏజెన్సీ నిర్వాహకుడు
- నూతన ఏజెన్సీకి కట్టబెట్టినా.. మూడు నెలలుగా అందని జీతాలు



శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని హాస్టళ్లలో భద్రతా నిమిత్తం 2015 ఆగస్టులో తొలి దశలో 40 మంది సెక్యూరిటీ గార్డులను నియమించారు. అనంతరం మరో 20 మంది నియామకం చేపట్టారు. వీరందరి నిర్వహణ బాధ్యతను వెంగమాంబ ఏజెన్సీకి అప్పగించారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రక్రియ పూర్తి చేశారు.

ప్రకటించిన వేతనంలోనూ కోత

సెక్యూరిటీ గార్డుగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరితో విధుల్లో చేరేందుకు ముందు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.25 వేలు కట్టించుకున్నారు. నియామకం సమయంలో ఒక్కొక్కరికి నెలకు రూ.10,200 వేతనం చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా నెలకు రూ. 6,700 చొప్పున అందిస్తూ వచ్చారు. పీఎఫ్, ఇతరత్రా పన్నుల పేరుతో నిర్దేశిత జీతం కన్నా రూ. 3,500 తక్కువ చెల్లించారు. తమకు తక్కువ జీతం అందుతోందంటూ పలువురు వర్సిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఏజెన్సీ కింద పనిచేసేవారి బాధ్యత వర్సిటీది కాదంటూ, ఏదైనా ఏజెన్సీ నిర్వాహకులతో తేల్చుకోవాలని అధికారులు స్పష్టం చేయడంతో గత ఏడాది సెక్యూరిటీ గార్డులు ఆ మేరకు నిర్వాహకుడిని నిలదీశారు. ఆ సమయంలో వారికి సర్ది చెప్పిన నిర్వాహకుడు నవంబర్ నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ప్రతి నెలా వ్యత్యాసం ఉన్న రూ. 3,500, రూ.25 వేలు డిపాజిట్ మొత్తం స్వాహా అయినట్లు తెలుసుకున్న సెక్యూరిటీ గార్డుల వేదనకు అంతులేకుండా పోతోంది. ఉద్యోగులను వెంగమాంబ ఏజెన్సీ నిర్వాహకుడు మోసం చేయడంతో .. కార్తికేయ ఏజెన్సీకు సెక్యూరిటీ గార్డులను అప్పగించారు. అయినప్పటికీ ఈ సంస్థ కూడా ఎవరికీ మూడు నెలలుగా జీతాలు అందించలేదు.

ఉదయం పూట కూలీ పనికి



ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అనంతపురంలో కమ్మీ పనికి వెళుతున్నాను. రూ. 150లు ఇస్తారు. గతంలో ఉన్న ఏజెన్సీ కట్టించుకున్న రూ. 25 వేలు డిపాజిట్, పీఎఫ్ మొత్తాన్ని ఇవ్వలేదు. నిర్వాహకుడు ఎక్కడ ఉన్నారో తెలియదు. వర్సిటీ అధికారులు మా మీద దయతలచి సహకరిస్తున్నారు.

– సురేంద్ర, సెక్యూరిటీ గార్డు

సెంట్రింగ్ పని చేస్తున్నా



మూడు నెలలుగా జీతాలు అందలేదు. దీంతో డ్యూటీ ఒక షిఫ్టు చేసి, మరో షిఫ్టులో సెంట్రింగ్ పనికి వెళుతున్నాను. వెంగమాంబ ఏజెన్సీ నిర్వాహకుడు తక్కువ జీతం ఇచ్చి మమ్మల్ని మోసం చేశాడు. మా సమస్యలను వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పరిష్కరిస్తామన్నారు. మా ఉద్యోగాలు కొనసాగించి. మరో ఏజెన్సీకి అప్పగించి ఉద్యోగాలు నిలబడేలా చేశారు.

– ఆదిశేషయ్య. సెక్యూరిటీ గార్డు.

పీఎఫ్ అందలేదు



పీఎఫ్, ఇతరత్రా అలవెన్సులు వెంగమాంబ ఏజెన్సీ వారు ఇవ్వకుండా స్వాహా చేశారు. ప్రతి నెలా రూ.3,500 జీతం తక్కువగా ఇచ్చారు. పైగా రూ.25 వేలు డిపాజిట్‌ను తిరిగి ఇవ్వలేదు.

– వన్నూరప్ప, సెక్యూరిటీ గార్డు

సామూహిక సెలవులో 'ఆర్‌డబ్ల్యూఎస్'

- అధికారులకు సమ్మె నోటీసు అందజేసిన ఇంజినీర్లు



కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

అనంతపురం సెంట్రల్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ అగళి, పెనుకొండ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు సంతోష్, శైలజాప్రసాద్, మడకశిర తహసీల్దార్ హరిలాల్ నాయక్, పరిగి ఈఓఆర్డీ సుబాషిణమ్మపై సస్పెన్షన్ వేటు వేస్తూ కలెక్టర్ వీరపాండియన్ తీసుకున్న నిర్ణయం వివాదస్పదమైంది. కలెక్టర్ వైఖరికి నిరసనగా జిల్లాలో పనిచేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లందరూ మూకుమ్మడిగా సెలవులో వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ అనంతపురంలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య మీటింగ్ హాల్‌లో బుధవారం సమావేశమై తీర్మానించారు. అనంతరం నల్లబ్యాడ్జీలు ప్రదర్శిస్తూ కలెక్టరేట్‌కు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని కలిసేందుకు కలెక్టర్ విముఖత వ్యక్తం చేయడంతో అక్కడే బైఠాయించి కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 22 ప్రకారం మరుగుదొడ్ల నిర్మాణంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పాత్ర ఏమాత్రం ఉండబోదని స్పష్టం చేశారు. అయినా ఈ నెల 9న కలెక్టర్ సమావేశం నిర్వహించి సపోర్టు చేయాలని సూచించారని గుర్తు చేశారు. మరుగుదొడ్ల నిర్మాణమనేది ప్రజల్లో చైతన్యంతో చేపట్టాల్సిన కార్యక్రమమని వివరించారు. అయినప్పటికీ నిర్మాణాలకు కృషి చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో సాధకబాధకాలు ఏవీ పరిగణలోకి తీసుకోకుండా ఏకంగా ఉద్యోగులను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేసే వరకూ సెలవులో పోవాలని నిర్ణయించినట్లు, ఈ మేరకు ఉన్నతాధికారులకు సమ్మె నోటీసు అందజేసినట్లు స్పష్టం చేశారు.

అసాంక్రమిక వ్యాధుల విభాగం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ గీతా ప్రసాదిని

అనంతపురం మెడికల్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అసాంక్రమిక వ్యాధుల విభాగం (ఎన్‌సీడీ సెల్)ను బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎన్‌సీడీ స్టేట్ నోడల్ ఆఫీసర్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ గీతాప్రసాదిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు, నోటి, రొమ్ము, గర్భ సంచి కేన్సర్‌లు, కంటి చూపు, థైరాయిడ్, ఫ్లోరోసిస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స చేయనున్నట్లు చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళా మాస్టర్ హెల్త్ చెకప్ ద్వారా 30 ఏళ్లు పైబడిన ప్రతి మహిళ పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఇంటింటి సర్వేలో ఉపయోగించే మహిళా ఆరోగ్యం పుస్తకాలను విడుదల చేశారు. అంతకుముందు ప్రోగ్రాం ఆఫీసర్లతో సమావేశమై ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై సమీక్షించారు. అందరూ బాధ్యతాయుతంగా పని చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, ఎన్‌సీడీ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ అనిల్‌కుమార్, డీసీహెచ్ఎస్ రమేశ్‌నాథ్, డాక్టర్ గంగాధర్, ఇర్షాద్, ఎన్‌సీడీ సెల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఆర్టీలకు మే నెల వేతనాలు : ఎస్‌ఎస్‌ఏ పీఓ

అనంతపురం ఎడ్యుకేషన్: కేజీబీవీల్లో పని చేస్తున్న సీఆర్టీలకు మే నెల వేతనాలు చెల్లించనున్నట్లు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గతేడాది సీఆర్టీలకు పాఠశాలలు పునఃప్రారంభమైన జూన్ 12 నుంచి వేతనాలు చెల్లించిటన్లు గుర్తు చేశారు. ఈసారి మే 3న రీ ఎంగేజ్ చేశారని దీని ప్రకారం వేతనాల చెల్లింపు విషయమై ఎస్పీడీతో చర్చించి మే నుంచి వేతనాల చెల్లింపునకు అనుమతి పొందినట్లు వివరించారు.

ఉపాధి శిక్షణ..

4 నుంచి బ్యూటీషియన్, కుట్టులో ఉచిత శిక్షణ

ఎస్కేయూ:

రూడ్‌సెట్ శిక్షణ సంస్థలో సెప్టెంబర్ 4 నుంచి నిరుద్యోగ మహిళలకు బ్యూటీషియన్, కుట్టులో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ పి.వెంకటరమణ తెలిపారు. అనంతపురం జిల్లాకు చెందినవారై, రేషన్ కార్డు, ఆధార్, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన వారు ఇందుకు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో వసతితో పాటు భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పూర్తి సమాచారం కోసం 08554–255925లో సంప్రదించాలని కోరారు.


'ఎస్ఆర్ఐటీ'కి న్యాక్ కమిటీ సభ్యుల అభినందన



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న న్యాక్ పీర్ కమిటీ సభ్యులు

జేఎన్‌టీయూ: అనతి కాలంలోనే జేఎన్‌టీయూ పరిధిలో అత్యుత్తమ కళాశాలగా ఎస్ఆర్ఐటీ గుర్తింపు పొందిందని, మరింత కృషి చేస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు సాధ్యమేనని న్యాక్ పీర్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ నరేంద్ర చౌదరి (డైరెక్టర్ వీఎన్ఐటీ, నాగపూర్) అన్నారు. కళాశాల పర్యటన ముగింపు సందర్భంగా అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌తో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాక్ పీర్ కమిటీ సభ్యులు మాట్లాడారు. ఎస్ఆర్ఐటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు చేయూతనిచ్చే విధంగా ఉచిత బస్సు సదుపాయం, ఈపీఎఫ్, బోనస్ సదుపాయాలు కల్పించడాన్ని అభినందించారు. కళాశాలలోని సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే.. పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. పరిశ్రమలతో మరిన్ని అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాక్ పీర్ కమిటీ సభ్యులు డాక్టర్ వినాయక్ షేట్ (గోవా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్), డాక్టర్ రాజేష్ పంత (పెల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఛైర్మెన్, నోయిడా) ఎస్ఆర్ఐటీ కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి, ఛైర్ పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి, సీఈఓ జగన్ , ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ కృష్ణకుమారి



ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ కృష్ణకుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జియాగ్రఫీ విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్‌గా ఆమె పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెకు మాజీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జీవీ రమణ, పరిశోధన విద్యార్థులు, బోధనేతర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

విద్యా సమాచారం..

బీటెక్ ఫలితాలు విడుదల

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ పరిధిలో జూన్–2017లో నిర్వహించిన బీటెక్ మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ, బీటెక్, బీఫార్మసీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేశారు. ఈ మేరకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ సి.శశిధర్ తెలిపారు. మరింత సమాచారం కోసం http:/jntuaresults.azurewebsites.net వెబ్‌సైట్ పరిశీలించాలని సూచించారు.

సజావుగా గ్రూప్–1 మెయిన్స్

అనంతపురం రూరల్: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష సజావుగా జరిగింది. నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 688మంది అభ్యర్థులకు గాను 412మంది హాజరయ్యారు. కేంద్రాన్ని ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రెటరీలు మహబుబ్‌బాషా, సుధాకర్‌బాబు, ఆర్‌వీ రమణ పర్యవేక్షించారు.

- హెచ్చెల్సీ పరిధిలో పంట సాగు వద్దు
- నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటరమణరెడ్డి

ఆయకట్టుకు నీరివ్వం



మాట్లాడుతున్న ఈఈ కె.వెంకటరమణరెడ్డి

కణేకల్లు: హెచ్చెల్సీ ఆయకట్టు కింద వరి లేదా ఆరుతడి పంటలేవి సాగు చేయ రాదంటూ రైతులకు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటర మణరెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం టీబీ డ్యామ్‌లో నీటి నిల్వలు నిరాశజనకంగా ఉన్నాయని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయకట్టుకు చుక్కనీరు కూడా ఇవ్వలే మని తేల్చిచెప్పారు. కణేకల్లులోని హెచ్చె ల్సీ అతిథి గృహంలో బుధవారం నిర్వ హించిన డిస్ట్రిబ్యూటరీ సంఘం అధ్యక్షు లు కేశవరెడ్డి అధ్యక్షతన సాగునీటి సంఘం అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బుధవారం నాటికి టీబీ డ్యామ్‌లో 1618.62 అడుగుల నీటిమ ట్టంతో 54.57టీఎంసీల నీరు నిల్వ ఉంద న్నారు. ఈ లెక్క ప్రకారం హెచ్చెల్సీకి 8.11 టీఎంసీల నీరు మాత్రమే వస్తా యని వివరించారు. జిల్లాలో తాగునీటి అవసరాలకు 10.50టీఎంసీల నీరు కాగా, తాజా లెక్కల ప్రకారం తాగునీటికి 2.40టీఎంసీల నీరు తక్కువ పడుతున్నా యని తెలిపారు. కర్ణాటక ప్రాంతం వారు నీటిని విడుదల చేసుకునే సమయంలోనే జిల్లాకు నీటిని సమకూర్చుకునే యోచన లో ఉన్నట్లు చెప్పారు. వచ్చే నెలలో హెచ్చెల్సీకి నీరు విడుదల చేసే అవకాశ ముందన్నారు. తాగునీటి కోసం విడుదల చేసే ఈ నీళ్లను అక్రమంగా జలచౌర్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. టీబీ డ్యామ్ పరిస్థితిని రైతులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని సాగునీటి సం ఘాల అధ్యక్షులకు ఈఈ విజ్ఞప్తి చేశారు.

నాన్ ఆయకట్టుదారులు చోరీ చేస్తే..

హెచ్చెల్సీ పొడవునా నాన్ ఆయకట్టు రైతులు పైప్‌లు, మోటార్ల ద్వారా జల చౌర్యం చేస్తే తామేమీ చేయలేమంటూ సాగునీటి సంఘాల అధ్యక్షులు కాంతారావు, రుద్రేగౌడ్, మాబుసాబ్ పేర్కొన్నారు. స్పెషల్ టీమ్, పోలీసు బందోబస్తు పెట్టి జలచౌర్యం కాకుండా అధికారులే చూసుకోవాలన్నారు. ఈ విష యాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ తానని ఈఈ అన్నారు.

ఆరుతడి పంటలకైనా...

హెచ్ఎల్సీ ఆయకట్టు కింద ఆరుతరి పంటల సాగుకైనా నీరివ్వాలని బెణికల్లు సాగునీటి సంఘం టీసీ సభ్యుడు రంగారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు మాబుసాబ్ తదితరులు విజ్ఞప్తి చేశారు. టీబీ డ్యామ్‌కు ఇన్‌ఫ్లో పెరిగి నీటి నిల్వ 70టీఎంసీలకు చేరితే ఆలోచిస్తామని, ప్రస్తుతమైతే చుక్కనీరు కూడా ఇవ్వలే మని పంటలు సాగు చేసి నష్టపోవద్దని ఈఈ స్పష్టం చేశారు.

పరిహారమైనా ఇవ్వండి

హెచ్ఎల్సీ ఆయకట్టుకు నీరివ్వకుండా క్రాప్‌హాలిడే అమలు చేస్తే రైతులు బతకే దెలా అంటూ సాగునీటి సంఘం అధ్యక్షు లు ఈఈ కె.వెంకటరమణరెడ్డిని ప్రశ్నించారు. ఈ ప్రాంత రైతులకు వ్యవ సాయమే ప్రధాన జీవనాధారమని పంటలు లేకపోతే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని అసహనం వ్యక్తంచే శారు. ఈ క్రమంలో ఆయకట్టు రైతులకు పరిహారమిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశం తన పరిధిలోకి రాదని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ తానని ఈఈ అన్నారు. కార్యక్రమంలో కణేకల్లు హెచ్చెల్సీ సబ్ డివిజన్ డీఈఈ రామసంజన్న, జేఈలు దివాకర్‌రెడ్డి, నరేంద్రమారుతి, రంజిత్‌కుమార్, డిస్ట్రి బ్యూటరీ సంఘం ఉపాధ్యక్షులు చంద్రశే ఖర్‌గుప్తాతోపాటు కణేకల్లు, బొమ్మనహా ళ్, విడపనకల్లు మండలాల సాగునీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎస్సీలకు భూముల కొనుగోలు నిధుల విడుదల : జేసీ



విలేకరులతో మాట్లాడుతున్న జేసీ

విడపనకల్లు: జిల్లా వ్యాప్తంగా భూమి లేని ఎస్సీలకు ఎస్సీ కార్పరేషన్ ద్వారా భూములు కొనుగోలు చేసి ఇచ్చేందుకు రూ.27 కోట్ల మేర నిధులు మంజూరైనట్లు జాయింట్ కలెక్టర్ రమామణి తెలిపారు. బుధవారం విడపనకల్లు తహసీల్దార్ కార్యలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విడపనకల్లులో వ్యవసాయానికి యోగ్య మైన 216 ఎకరాల భూమిని కొనుగోలుజేసి 334 మంది నిరుపేద ఎస్సీ రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు భూమి ధరలో 25 శాతం భరించాల్సి ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ మలోలా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాము నాయక్, తహసీల్దార్ శంకరయ్య పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ తప్పని సరి



బాలసదన్ విద్యార్థులతో మాట్లాడుతున్న రామసుబ్బారెడ్డి

హిందూపురం అర్బన్: బాలల సంరక్షణ కేంద్రాల ఏర్పాటుకు సెక్షన్ 41 ప్రకారం తప్పనిసరిగా ఈ నెల 26వతేది లోపు రిజిస్ట్రేషన్ చేయించాలని నిర్వాహకులకు జువెనైల్ జిల్లా ప్రాజెక్టు అధికారి రామ సుబ్బారెడ్డి సూచించారు. హిందూపురంలోని సత్యసాయిబాల సదన్, ఐసీడీఎస్ బాలసదన్ కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. పిల్లలకు కల్పిస్తున్న సదుపా యాలు, భోజనాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. బాలల సంరక్షణ కేంద్రాలను రిజిస్ట్రేషన్ చేయించకపోతే సెక్షన్ 42 ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు.

విచారణాధికారిని నియమించాలి : యూటీఎఫ్



మాట్లాడుతున్న జిలాన్

అనంతపురం ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్‌లో చోటు చేసుకున్న అక్ర మాలపై విచారణకు ప్రత్యేక అధికారిని నియమించాలని యూటీఎఫ్ ఏపీ కార్యదర్శి జిలాన్ డిమాండ్ చేశారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుధా కర్ అధ్యక్షతన బుధవారం జరిగిన ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు ఉపాధ్యాయులు అక్రమంగా ఫెర్ఫార్మెన్స్ పాయింట్లు వేయించుకుని అక్ర మాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీని వెనుక పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. కొందరు అధికారుల పాత్ర కూడా ఉంద న్నారు. 40 శాతం అంగ వైకల్యం కల్గిన కేటగిరీ కింద బదిలీ పొందిన వారి సర్టిఫికెట ను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధానకార్య దర్శి రమణయ్య, నాయకులు కోటేశ్వరప్ప, సాయినాథ్‌బాబు, సురేష్, అనిల్, శివశం కర్‌రెడ్డి, వెంకటేశులు, మహబూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

సాంకేతిక పురోగతితోనే దేశాభివృద్ధి



మాట్లాడుతున్న రెక్టార్ హెచ్. లజిపతిరాయ్

ఎస్కేయూ: సాంకేతిక పురోగ తితోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎస్కేయూ రెక్టార్, ప్రొఫెసర్ హెచ్.లజిపతిరాయ్ అన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యంలోని ఇంజినీరింగ్ కళాశా లలో బీటెక్ తొలి సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రొ ఫెసర్ కె.రాఘవేంద్రరావు అధ్యక్షతన బుధవారం నిర్వ హించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడారు. విద్యా ర్థులకు విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, నైపుణ్యాలు అత్యవసరమన్నారు. ఇంజినీ రింగ్ పూర్తి చేసిన వారు కేవలం 10 నుంచి 15 శాతం మందికి మాత్రమే ఉద్యోగ అవకాశా లు దక్కుతున్నాయన్నారు. మార్కుల శాతం కన్నా, నైపుణ్యాలకే పరిశ్రమలు ప్రాధాన్యత నిస్తున్నాయని, ఆంగ్లంలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలు తప్పనిసరిగా పెంపొందించు కోవాలన్నారు. ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్‌కు సన్నద్ధమయ్యే విద్యార్థులు బీటెక్ తొలి సంవత్సరం నుంచి ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుధాకర్ బాబు, జేఎన్‌టీయూ పాలకమండలి సభ్యుడు ప్రొఫెసర్ సి.శశిధర్ పాల్గొన్నారు.



ప్రత్యక్ష ప్రసారంలో పాఠం వింటున్న విద్యార్థులు (ఇన్‌సెట్) గణితం బోధిస్తున్న లిటిల్ టీచర్ అఖిల

ఆకట్టుకున్న లిటిల్ టీచర్ పాఠం

కదిరి మండల పరిధిలోని కాళసముద్రం గురుకుల పాఠశాలలో బుధవారం మన టీవీ కార్యక్రమంలో ప్రసారమైన లిటిల్ టీచర్ పాఠం విద్యార్థులను ఆకట్టుకుంది. గురుకుల పాఠశాలలో మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి హైదరాబాదు నుంచి పాఠాలు బోధించే విధానాన్ని రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. అందులో భాగంగా కృష్ణాజిల్లా నారాయణపూర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదివే విద్యార్థిని అఖిల గణితంలో పెయిర్స్ ఆఫ్ ఏంజిల్స్ పాఠాన్ని బోధించింది.

– కదిరి అర్బన్

స్టేడియంలకు సోలార్ వెలుగులు

అనంతపురం సప్తగిరి సర్కిల్: జిల్లాలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియాలకు సోలార్ ద్వారా వెలుగులు అందిస్తున్నట్లు డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ తెలిపారు. శాప్ ఆదేశాల మేరకు హైద రాబాద్‌కు చెందిన ప్రత్యేక బృందం గురు వారం జిల్లాలోని కళ్యాణదుర్గం, నార్పల, రామగిరి, పెనుకొండలో ఉన్న స్టేడియాల్లో వాటిని ఏర్పాటు చేసేందుకు పరిశీలించను న్నారు. ఒక్కో స్టేడియానికి రూ.25 లక్షలతో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటితో పాటు నూతనంగా నిర్మించబోయే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు 1.25 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.


డబ్లింగ్ ట్రాక్, రైల్వేస్టేషన్ల తనిఖీలు



డిస్ప్లేబోర్డుల ఏర్పాటులో సూచనలు ఇస్తున్న జీఎం గుప్త

హిందూపురం అర్బన్: రైల్వే ప్రయాణికుల భద్రతకు తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జీఎం ఎ.కె. గుప్త అన్నారు. డీఆర్ఎం ఆర్.ఎస్. సక్సెనా, అశోక్‌గుప్తలతో కలిసి బెంగళూరు నుంచి ప్రత్యేక రైలులో హిందూపురం చేరుకున్న ఆయన, పెనుకొండ, హిందూపురం మధ్య రైల్వే లైన్ డబ్లింగ్ పనులు పరిశీలించారు. అండర్ బ్రిడ్జి నిర్మాణాలపై అధికారుల తో చర్చించారు. తర్వాత హిందూపురం రైల్వేస్టేషన్‌ను పరిశీలిం చారు. ప్రయాణికులకు మౌలిక సదుపాయలు కల్పించడంలో అలసత్వం ఉండబోరాదని సిబ్బందికి సూచించారు. రైలు ప్రయాణ వేళల డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుపై సూచనలు అందిం చారు. ఈ సందర్భంగా జీఎంకు మజ్దూర్ యూనియన్ నాయ కులు సన్మానం చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి శేఖర్, బ్రాంచ్ కార్యదర్శి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొ న్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ ఈ సంద ర్భంగా వారు వినతిపత్రం అందజేశారు.

విరుద్ధ రూపాల్లో పూజలు తగదు



శాస్త్రానుసరంగా విఘ్నేశ్వరునికి ఎన్నో రూపాలు ఉన్నాయి. అలాంటి రూపాలనే మట్టితో చేసి పూజలు చేయడం వల్ల సత్వర ఫలితాలు కల్గుతాయి. అయితే వికృతరూపాల్లో వినాయకుడి విగ్రహాలను రూపొందించి పూజలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. భక్తి శ్రద్ధలతో పూజలు చేయాల్సిన గణపతికి నిండైన ఆకారంలో శాంతిస్వరూపుడిగాను, అనుగ్రహపతి రూపాల్లో పూజలు చేస్తే గణాధిపతి అనుగ్రహం కల్గుతుంది.

–సునీల్‌శర్మ, వేదపండితుడు, హిందూపురం

వింతపోకడలు శాస్త్ర విరుద్ధం



శాస్త్రాల్లో గణపతికి ఒక రూపం సూచించారు. ఆ రూపాల్లో పూజలు చేయడమే ఉత్తమం. అలాకాకుండా వింతపోకడలతో, సినియా హిరోల వేషధారణల్లో విగ్రహాలు తయారుచేసి పూజించడం సరికాదు. ఈ విషయాన్ని హిందూ సుర్షా సమితి ద్వారా ప్రచారం చేస్తున్నాం.

– రవి, హిందూసురక్షాసమితి అధ్యక్షుడు, హిందూపురం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తెరగాలి. అయితే చాలా ఏళ్లగా ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారవుతున్న గణపతి విగ్రహాలే వస్తుండడంతో జల కాలుష్యం అధికమవుతోంది. అందువల్లే మేము అనేక సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రజలకు ఉచితంగా అందిస్తున్నాము. ఈసారి సుమారు రెండు వేల విగ్రహాలను వితరణ చేస్తున్నాం.

–చంద్రశేఖరరెడ్డి, సాయి అప్పా డ్రైవింగ్ స్కూల్



మట్టి గణపతి విగ్రహాలను కొనుగోలు చేస్తున్న దృశ్యం

- మట్టి విగ్రహాలే ముద్దు... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు
- పర్యావరణంపై అవగాహన పెంచుతున్న స్వచ్ఛంద సంస్థలు



మట్టి గణ

అనంతపురం కల్చరల్:

ప్రపంచానికి ఆధ్యాత్మిక మార్గాన్ని పరిచయం చేసిన మన సంస్కృతీ సంప్రదాయాల్లో ప్రధాన భాగమైన పండుగలన్నీ ప్రకృతితో మమేకమైనవే. వినాయక చవితి కూడా అందులో భాగమే. గతంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించి అనంతరం నీళ్లల్లో నిమజ్జనం చేసేవారు. కాలం మారింది... పైపై మెరుగుల ఆకర్షణకే ప్రాధాన్యం పెరిగింది. దీంతో పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ హల్‌చల్ చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా మార్కెట్‌లోకి వస్తున్న లక్షలాది వినాయక విగ్రహాల్లో 80 శాతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవే కావడంతో వాటిని నిమజ్జనం చేస్తున్న కుంటలు, చెరువులు, బావులు కలుషితమై పోతున్నాయి. దీంతో పర్యావరణానికి, తద్వారా మానవాళికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు మట్టి వినాయకుల ఆవశ్యకతను గుర్తించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈక్రమంలోనే మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తూ జనాన్ని ప్రోత్సహిస్తున్నారు.



ధరలు కూడా తక్కువ

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాలతో పోలిస్తే మట్టివిగ్రహాల ధరలు కూడా బాగా తక్కువనే చెప్పాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వేలల్లో పలుకుతుండగా..మట్టి విగ్రహాలు మాత్రం వందల రూపాయల్లోనే లభిస్తున్నాయి. కలకత్తా నుంచి నగరానికి విచ్చేసిన ఓ వ్యాపారి టవర్‌క్లాక్ వద్ద మట్టి వినాయకులను విక్రయిస్తున్నాడు. సైజును బట్టి రూ.250 నుంచి రూ.2000 వరకు ప్రజలకు విక్రయిస్తున్నాడు. అలాగే చిన్న సైజులో ఉండేవి కొన్ని సంస్థల వారు లాభాపేక్ష లేకుండా కేవలం రూ.5 నుంచి రూ.10 విక్రయిస్తున్నారు.

ఉచితానికి శ్రీకారం

మట్టి వినాయక విగ్రహాల వల్లే జరిగే మేలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాయి. ఏడెనిమిదేళ్ల కిందటే పురుషోత్తమ రెడ్డి అనే వ్యక్తి మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఆయన బాటలోనే అనేక సంస్థల వారు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి చుట్టుపక్కల పల్లెల నుంచి మట్టిని సేకరించి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు.

ఉత్సవాల్లో జాగ్రత్తలు తప్పనిసరి



విద్యుత్‌శాఖ డీఈ ఎస్.నారాయణనాయక్

అనంతపురం అగ్రికల్చర్:
వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అనంతపురం డివిజన్ డీఈ ఎస్.నారాయణనాయక్ తెలిపారు. మంటపాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ విద్యుత్ సరఫరా కోసం సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్, సెక్షన్ ఆఫీసు, పాతవూరు పవర్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్, సర్కిల్ ఆఫీసుల్లో ఎక్కడైనా సంప్రదించవచ్చన్నారు. తాత్కాలిక సరఫరా కింద సర్వీసు కోసం అనుమతి తీసుకుని డీడీ రూపంలో డబ్బు చెల్లించాలన్నారు. లేదంటే సమీపంలో ఉన్న నివాసాల నుంచి కూడా అనుమతితో సరఫరా తీసుకునే వీలుందన్నారు. ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ కొక్కీలు తగిలించడం, ఇతరత్రా అక్రమంగా విద్యుత్‌ను వాడితే అపరాధ రుసుము విధించడంతో పాటు తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లైన్‌మెన్, ఏఈ, ఏడీఈ, డీఈలను సంప్రదిస్తే విద్యుత్ సరఫరా, ఇతరత్రా జాగ్రత్తలపై అవసరమైన చర్యలు, అలాగే ఫోన్ నంబర్లు కూడా ఇస్తారని తెలిపారు. మంటపాలకు విద్యుత్ సరఫరా చేసే సమయంలో స్టాండర్డ్ సర్వీసు వైర్లు ఉపయోగించాలన్నారు. ఎటువంటి జాయింట్లు ఉండకూడదన్నారు. ఫీజు కటౌట్లు, మంటలు ఆర్పడానికి అవసరమైన సామగ్రి (ఫైర్ ఎక్స్‌టెన్యుడసర్) అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎక్కువ విద్యుత్ ఖర్చు అయ్యే సోడియం వెపర్ లైట్లు కాకుండా ఎల్‌ఈడీ లేదా సీఎస్‌ఎల్ బల్బులు వాడితే మేలన్నారు. పెద్ద పెద్ద మంటపాల నిర్వాహకులు ఎలక్ట్రీషియన్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

వివరాలకు 08554-276567, 08554-272213, లేదంటే 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

శింగనమల చెరువులో నిమ

- చెరువును పరిశీలించిన అధికారుల బృందం

అనంతపురం సెంట్రల్: హెచ్చెల్సీకి నీరు విడుదల ఆలస్యమైన నేపథ్యంలో ఈ సారి వినాయక నిమజ్జనం జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న శింగనమల చెరువులో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 22న సాక్షిలో 'నిమజ్జనం... ఓ విఘ్నం శీర్షికన వినాయక నిమజ్జన వేడుకల్లో భక్తులకు నెలకొన్న ఆందోళనలపై కథనం వెలువడిన విషయం విధితమే. అప్పటి వరకూ హెచ్చెల్సీకి నీళ్లు వస్తాయేమోననే భావనలో ఉన్న జిల్లా యంత్రాంగం సాక్షి కథనంలో మేల్కొంది. ఈ నేపథ్యంలోనే బుధవారం సాయంత్రం వినాయక ఉత్సవ సమితి అధ్యక్షులు, మేయర్ స్వరూపతో కూడిన బృందం శింగనమల చెరువును పరిశీలించింది. ప్రస్తుతం చెరువులో 4 అడుగుల మేర నీరు ఉండడంతో రెండు ప్రదేశాల్లో నిమజ్జనం వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. రెండు క్రేన్‌ల



శింగనమల చెరువును పరిశీలించేందుక వస్తున్న మేయర్, అధికారులు

సాయంతో వినాయకులను నిమజ్జనం చే తగ్గ ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. కా మలోల, నగరపాలక సంస్థ కమిషనర్ మల్లికార్జునవర్మ, వినాయక ఉత్సవ సమితి పరుచూరి రమేష్, బీఎస్‌ఎన్‌ఎల్ శ్రీనా, ల మార్, నాగన్న పాల్గొన్నారు.



మట్టిమేలు తలపెట్టాలంటూ 'సాక్షి' ప్రచారం



ఉచిత పంపిణీకి సిద్ధంగా ఉంచిన మట్టి గణపతి విగ్రహాలు

నేడు మట్టి వినాయకుల పంపిణీ

టీటీడీ ధర్మప్రచార మండలి జిల్లా అధ్యక్షుడు శ్రీపాద వేణు ఆధ్వర్యంలో నేడు అనంతపురంలోని సరోజినీరోడ్డులో ఉదయం 9 గంటలకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా స్థానిక హౌసింగ్‌బోర్డులోని శ్రీసాయి అప్న డ్రైవింగ్‌స్కూల్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల రెడ్డి పంపిణీ చేస్తారని నిర్వాహకులు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఇక టవర్ క్లాక్ వద్ద అవినీతి వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సాయంత్రం 4.30 గంటలకు విగ్రహాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే మరికొన్ని సంస్థలు పాతూరు, కమలానగర్ తదితర చోట్ల మట్టివినాయక విగ్రహాలను ఉచిత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాయి.



విఘ్నేశ్వరున్ని ఇలా పూజిద్దాం

భాద్రపద చవితి నాడు వచ్చే వినాయక వ్రతాన్ని అత్యంత నిష్ఠగా ఆచరించాలి. ఉదయం ఇంటిల్లిపాదీ తలంటు స్నానాలు చేసి, ఇంటికి మామిడాకులు కట్టుకోవాలి. మట్టితో చేసిన గణపతి విగ్రహాన్ని చక్కగా అలంకరించుకుని పీటపై పెట్టి సిద్ధం చేసుకోవాలి. దీపారాధన, ఘంటానాదం చేస్తూ వినాయక శ్లోకంతో వ్రతాన్ని ఆరభించాలి. అదేవిధంగా పసుపు, గంధంతో చిన్న వినాయకుని ప్రతిమను కూడా ఏర్పాటు చేసుకుని వ్రతమాచరించాలి. గజాననునికి అత్యంత ఇష్టమైన వివిధ రకాలు ఆకులు, పూలు, గరికతో పాటు పసుపు, కుంకుమలతో పూజించాలి. పూజ అనంతరం వ్రత విశిష్టతను తెలిపే కథలను పురోహితుడు చదువుతుండగా శ్రద్ధగా వినాలి. అనంతరం నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి, భక్తిశ్రద్ధలతో స్వీకరించాలని శాస్త్రం చెపుతోంది. బేసి సంఖ్య వచ్చేవిధంగా కనీసం మూడు చోట్లకయినా వెళ్లి వినాయక విగ్రహాల ఎదుట గుంజీలతో నీరాజనాలర్పించాలని పురోహితులు చెబుతున్నారు.

అవగాహన మరింత పెరగాలి



అరభి సంస్థ ద్వారా మేము అనేక సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై అవగాహన పెంచే అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నాం. నాటకాలను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నాం. ఇదే విషయంతో సాయి బాబా డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలసి రూపొందించిన ప్రదర్శనకు నంది అవార్డు కూడా వచ్చింది. వాతావరణ, జల కాలుష్యాలను తగ్గించుకోకపోతే రానున్న తరాలకు ముప్పు తప్పదు.

– సుబ్రమణ్యం, రచయిత, పర్యావరణ ప్రేమికులు

శాస్త్ర ప్రకారం చేయాలి



విఘ్నేశ్వరుని పూజ శాస్త్రం చెప్పిన ప్రకారమే చేయాలి. మేము టీటీడీ తరపున శాస్త్రాను సారమే వినాయక ప్రతిమలను తయారు చేసి ప్రజలకు ఐదేళ్లుగా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. కొందరు మాత్రం ప్రకృతి విరుద్ధంగా రసాయనాలతో విగ్రహాలు తయారు చేస్తున్నారు. దీంతో జల కాలుష్యం పెరిగిపోతోంది.

– శ్రీపాద వేణు, ధర్మప్రచార మండలి అధ్యక్షుడు, అనంతపురం

మట్టి వినాయకులనే కొంటున్నాం



గతంలో మేము రంగుల వినాయకులను కొనేవాళ్లం. చూడంగానే ముద్దుగా ఉంటాడని ఇంట్లో వాళ్లందరూ వాటినే ఇష్టపడేవారు. రానురానూ మట్టి వినాయకుల విగ్రహాల ప్రాధాన్యం తెలిసొచ్చింది. ఇపుడు మేమే కాదు...మా బంధువులంతా మట్టి విగ్రహాలకే మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్ తరాల వారికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల కలిగే నష్టాలు తగ్గాలంటే అందరూ మట్టి ప్రతిమలనే వాడాలి.

– మాధవి, గృహిణి, తపోవనం

తిం భజే

ర్జనం



యాలని, అందుకు
ర్యక్రమంలో ఆర్డీఓ
మూర్తి, డీఎస్పీ
ప్రధాన కార్యదర్శి
తికుమార్, కృష్ణకు

పర్యావరణ పరిరక్షణలో

సాక్షి సైతం

ప్రజాహిత కార్యక్రమాల్లో ఎప్పుడూ సామాన్యుల పక్షాన నిలిచే 'సాక్షి' మీడియా పర్యావరణ హితానికి తనవంతు కృషి చేస్తోంది. వాడవాడలా మట్టి వినాయక విగ్రహాలు కొలువుదీర్చేలా ప్రజలను చైతన్యవంతం చేస్తోంది. ''మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..మట్టి గణేశునికి జేజేలు పలుకుదాం'' అంటూ 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'సెల్ఫీగణేశా'కు విశేష స్పందన లభిస్తోంది. కేవలం నాలుగు మంచి మాటలకు పరిమితం కాకుండా మట్టిమేలు తలపెట్టిన వారికి మంచి బహుమతులందిస్తూ ప్రోత్సహిస్తోంది. పర్యావరణానికి హాని కల్గించే ''ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు..మట్టి విగ్రహాలే ముద్దు'' అంటూ 'సాక్షి' సాగిస్తున్న ఉద్యమం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది.



ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

- చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- నిర్వాహకులకు జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పిలుపు



అనంతపురం సెంట్రల్: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గణేష్ మంటపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మంటపాల నిర్వాహకులకు పిలుపునిచ్చారు. చవితి పర్వదిన వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల మనోభావాలు, భక్తి భావానికి ఆటంకం కలగకుండా ఉంటూనే వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుకోకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. సంబంధిత పోలీసు అధికారులు తప్పనిసరిగా ఆయా ప్రాంతాలను సందర్శించాలన్నారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. గాలి, వర్షాలకు మంటపాలు కూలిపోకుండా విద్యుదాఘాతాలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు సూచనలు చేయాలన్నారు. భక్తి భావనకు విరుద్ధమైన చర్యలు, జూదం, రికార్డు డ్యాన్సులాంటి కార్యకలాపాలు చేపట్టరాదని హెచ్చరించారు. రాజకీయ ప్రసంగాలు, వివాదాలకు తావివ్వరాదని, మంటపాల వద్ద పేలుడు పదార్థాలు ఉంచరాదని సూచించారు. విద్యుత్ సరఫరా విషయంలో సంబంధిత అధికారుల అనుమతులు పొందాలని, షార్టు సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మంటపాల పరిసరాల్లో ఏదైనా ఘటన జరిగినా, జరిగే అవకాశాలున్నా వెంటనే డయల్ 100, 9989819191 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

పాడి ఎంపికతోనే క్షీరధారలు

పశుశాఖ 'అనంత' డివిజన్ డీడీ టి.శ్రీనాథాచార్



అనంతపురం అగ్రికల్చర్: పాడి గేదె ఎంపిక పైనే పాల ఉత్పత్తి ఆధార పడి ఉంటుందని పశుసంవర్ధకశాఖ అనంతపురం డివిజన్ డీడీ డాక్టర్ టి.శ్రీనాథాచార్ తెలిపారు. దీంతోపాటు ఎండుగడ్డి, పచ్చిగడ్డి, దాణ తగినంత అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నపుడే పాడి ద్వారా మంచి ఆదాయం పొందవచ్చన్నారు.


పశువుల ఎంపిక ఇలా

అధిక పాల దిగుబడినిచ్చే సంకర జాతి జర్సీ, సంకర జాతి హెచ్ఎఫ్, గ్రేడెడ్ ముర్రా జాతులు గురించి తెలుసుకోవాలి. ఒకటి లేదా రెండు ఈతలు కలిగిన పశువులను ఎంపిక చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, మరుసటి రోజు ఉదయం ఇలా మూడు పూటలు పాలు పితికి సామర్థ్యాన్ని అంచనా వేసుకుంటే మేలు. చర్మం మృదువుగా, మెడ పొట్టిగా, పైనుంచి చూస్తే త్రికోణాకారం ఉన్న పశువు బాగుంటుంది. డొక్కలు నిండుగా, వెనుక కాళ్ల మధ్య పొదుగు బాగా విస్తరించి, నాలుగు చనులు సమాన దూరంలో అమరిఉన్నట్లు ఉండాలి. పొదుగుకు ఇరువైపులా పాలసిరలు (నరాలు) పెద్దవిగా ఉబ్బి, వంకర్లు తిరిగి ఉడాలి.


పాడి ఆవు

పశుగ్రాసంపై దృష్టి

పాడి, పశుపోషణలో ఎక్కువగా మేతకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పశువులు కొనేముందు



రెండు నెలలకు సరిపడా గడ్డి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. తొందరగా కోతకు వచ్చే స్పీడ్ సూడాన్ గ్రాస్, అధిక దిగుబడినిచ్చే బహువార్షికాలైన ఏపీబీఎన్ లేదా కో–3 లాంటి రకాల గడ్డిని పెంచితే ఐదారు పశువులను పోషించుకోవచ్చు. చౌడు, నీరు నిలిచే భూముల్లో పారాగడ్డి, పొలం గట్లపైన సుబాబుల్, కాలువగట్టపై అవిశ చెట్లు, పండ్ల తోటల మధ్య స్టైలో హమటా లాంటి గడ్డి రకాలను పెంచుకోవచ్చు. ఎటువంటి భూమి లేని రైతులు 'అజొల్లా', హైడ్రోఫోనిక్ విధానంలో పచ్చిగడ్డిని పెంచుకోవచ్చు. చాఫ్ కట్టర్ (గడ్డిని కత్తిరించే యంత్రం) ఉంటే మేత వృథా కాదు. అధిక పాల దిగుబడికి పచ్చిమేత, ఎండుగడ్డి ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే సమీకృత దాణ, ఖనిజ లవణ మిశ్రమం, దాణను జొన్న, సజ్జ, మొక్క జొన్న, చింతగింజల పొడి, వరి తౌడు, వేరు శనగ (చెక్క) పిండి ద్వారా తయారు చేసుకోవచ్చు.

అర్హులకే ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వాలి

- అధికారులకు జేసీ–2 ఆదేశం

అనంతపురం అర్బన్: ఖరీఫ్‌లో ఇప్పటి వరకు పంటలు సాగు చేయని రైతులకు మాత్రమే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేయాలని జేసీ–2 ఖాజా మొహిద్దీన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన చాంబర్ నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ–2 మాట్లాడుతూ, జిల్లాలో 8 లక్షల హెక్టార్ల సాగు భూమి ఉండగా... ఇప్పటి వరకు 3.96 లక్షల హెక్టార్లలో మాత్రమే అన్ని రకాల పంటలు సాగు చేశారన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలను బయోమెట్రిక్ పద్ధతిలో పంపిణీ చేయాలన్నారు. అలాగే విత్తనం తీసుకున్న ప్రతి రైతు భూమిని ఈ–క్రాప్ బుకింగ్ చేయాలని ఆదేశించారు. విత్తనాలు తీసుకున్న రైతులు కచ్చితంగా సాగు చేయాలని, అలా కాకుండా దుర్వినియోగంచేస్తే విత్తన రాయితీ తిరిగి వసూలు చేయాలని ఆదేశించారు. ఈ విషయం రైతులకు తెలిసేలా విత్తన పంపిణీ కేంద్రాల వద్ద బ్యానర్లను ప్రదర్శించాలని చెప్పారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

- ఐదో రోజు కొనసాగిన గోపాలమిత్రల ధర్నా


మోకాళ్లపై నిల్చుని ధర్నా చేస్తున్న గోపాలమిత్రలు

అనంతపురం అగ్రికల్చర్: విధుల్లోంచి తప్పించిన తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలనే ప్రధాన డిమాండ్‌తో గోపాలమిత్రలు చేస్తున్న ధర్నా బుధవారం ఐదో రోజుకు చేరుకుంది. స్థానిక పశుసంవర్ధకశాఖ, డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట ఐదో రోజు గోపాలమిత్రలు మోకాళ్లపై నిల్చుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకుడు వెంకటేష్ మాట్లాడుతూ... ఐదు రోజులుగా ధర్నా చేస్తున్నా.. ఒక్కరూ తమ గోడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక కుటుంబాలు రోడ్డున పడ్డామని, కుటుంబ పోషణ భారమై నరసింహులు అనే గోపాలమిత్ర ఆత్మహత్యాయత్నం చేసి చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్, పశుశాఖ, డీఎల్‌డీఏ అధికారులు తమకు న్యాయం చేయడానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు.

రెండు రోజుల్లో ఎఫ్ఐఆర్‌లు సమర్పించాలి

డీసీఓ, ఎంఐఏఓలకు ఏపీఎంఐపీ పీడీ ఆదేశం


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న పీడీ వెంకటేశ్వర్లు, ఏపీడీలు

అనంతపురం అగ్రికల్చర్: గత ఏడాది మంజూరై పొలాల్లో అమర్చిన డ్రిప్ యూనిట్ల ఫైనల్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టు (ఎఫ్ఐఆర్)లు రెండు రోజుల్లో సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) పీడీ ఎం.వెంకటేశ్వర్లు, ఏపీడీలు ఆర్.విజయశంకరరెడ్డి, జి.చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో ఎంఐ ఇంజనీర్లు, ఎంఐఏఓలు, కంపెనీ డీసీఓలతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. 2016–17కు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు దాదాపు పూర్తయ్యాయని, ఇంకా మిగిలి వుంటే రెండు రోజుల్లో పూర్తి చేసి కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఇక 2017–18కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ప్రాథమిక పరిశీలన (పీఐఆర్) చేసి అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. పరిశీలనలో భాగంగా బోరుబావిలో నీళ్లు వస్తున్న సమయంలో రైతుతో కలిసి ఫొటో తీయాలని ఆదేశించారు. నిపుణులైన ఫిట్లర్లతోనే డ్రిప్ పరికరాల అమర్చాలన్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సర్వర్ డౌన్‌తో విత్తన పంపిణీకి బ్రేక్

అనంతపురం అగ్రికల్చర్: సర్వర్ డౌన్ కావడంతో ప్రత్యామ్నాయ సాగు విత్తన పంపిణీకి బ్రేక్ పడింది. చాలా చోట్ల బయోమెట్రిక్ మొరాయించడంతో అటు రైతులు, అటు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొనడంతో చాలా చోట్ల రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తొలిరెండు రోజుల్లో ఓ మోస్తరు విత్తన పంపిణీ చేసినా... మూడో రోజు పంపిణీ దాదాపుగా నిలిచిపోయింది. అనంతపురం, గార్లదిన్నె, ఆత్మకూరు, రొద్దం తదితర మండలాల్లో ఉదయం 8 గంటలకే కౌంటర్ల వద్ద రైతులు బారుతీరి కనిపించారు. ఎండలు కూడా ఎక్కువగా ఉండటంతో వరుసల్లో నిలబడేందుకు ఇబ్బంది పడ్డారు. దీనికితోడు బయోమెట్రిక్ పనిచేయకపోవడంతో రైతులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. సర్వర్ సమస్య గురించి జిల్లా కేంద్రంలో ఉన్న సీడ్‌సెల్, ఎన్ఐసీ సెంటర్లకు తెలిపినా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో బుధవారం 'ప్రత్యామ్నాయ' విత్తనాల కోసం వచ్చిన వందలాది మంది రైతులు నిరాశతో వెనుదిరిగారు.

అధికారులతో రైతుల వాగ్వాదం


ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రొద్దంలో బారులు తీరిన రైతులు

అర్హులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ

జేడీఏ శ్రీరామమూర్తి


కణేకల్లులో విత్తన పంపిణీ గురించి అడిగి తెలుసుకుంటున్న జేడీఏ శ్రీరామమూర్తి

కణేకల్లు: పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చూస్తామని జేడీఏ శ్రీరామమూర్తి తెలిపారు. గతేడాది వేరుశనగ పంట సాగు చేసి నష్టపోయిన 5 లక్షల మందికి రూ.889 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైందని ఆయన వెల్లడించారు. బుధవారం ఆయన కణేకల్లులో ప్రత్యామ్నాయ పంటల విత్తన పంపిణీని పరిశీలించారు. అర్హులైన రైతులందరికీ ప్రత్యామ్నాయ పంట విత్తనాలను అందేలా చూడాలని ఏఓ శ్రీనివాసులును ఆదేశించారు. ఈ సందర్భంగా జేడీఏ విలేకరులతో మాట్లాడుతూ, ఇన్‌పుట్ సబ్సిడీ ప్రక్రియ 95శాతం పూర్తయ్యిందన్నారు. మిస్‌మ్యాచ్, ఇన్‌పుట్‌కు అర్హులై ఉండీ జాబితాలో పేరు లేని వారు, ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైనా ఖాతాల్లో డబ్బు జమ కాని వారు కొందరున్నారనీ, వీరందరికీ త్వరలోనే ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బు అందేలా చూస్తామన్నారు.

వేరుశనగ సాగుచేయని వారికే ప్రత్యామ్నాయ విత్తనాలు: జిల్లా వ్యాప్తంగా వేరుశనగ సాగయ్యే భూమి 8 లక్షల హెక్టార్లుంటే ఇప్పటి వరకు కేవలం 3.20 లక్షల హెక్టార్లలోనే వేరుశనగ సాగైందన్నారు. 80 వేల హెక్టార్లలో ఆముదం, కంది పంటలు సాగు చేశారన్నారు. ఖరీఫ్‌లో వేరుశనగ పంట సాగు చేయని రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వేరుశనగ సాగు చేసి ఈ–క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు ఇచ్చేది లేదన్నారు. నల్లరేగడి భూములున్న రైతులకు సెప్టెంబర్ 20 లోపు పప్పుశనగ విత్తనాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జేడీఏ తెలిపారు.

సహకార వ్యవస్థను నాశనం చేసే చర్య

- ధర్నాలో బ్యాంకు ఉద్యోగ సంఘం నేత రుష్యేంద్రబాబు


డీసీసీబీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు, సంఘం నాయకుడు రుష్యేంద్రబాబు

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) వ్యవహారాలపై సెక్షన్ 51 ప్రకారం విచారణ చేయాలని రిజిస్ట్రార్ ఆదేశించడం సహకార వ్యవస్థను నాశనం చేసేదిగా ఉందని బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్యక్షుడు డి.రుష్యేంద్రబాబు విమర్శించారు. విచారణను నిలిపివేయాలనే డిమాండ్‌తో నాలుగు రోజులుగా డీసీసీబీ ఎదుట ఉద్యోగ సంఘాలు చేస్తున్న నిరసన కార్యక్రమం ఐదో రోజు మంగళవారం కూడా కొనసాగింది. ఇలాంటి ఏకపక్ష విచారణను తక్షణం ఉపసంహరించుకోవాలని ఉద్యోగులంతా డిమాండ్ చేశారు. ఆందోళనలో భాగంగా గురువారం స్థానిక జిల్లా సహకార అధికారి (డీసీఓ) కార్యాలయం ఎదుట మహాధర్నా తలపెట్టామన్నారు. గురువారం ఉదయం 9.30 గంటలకు డీసీసీబీ దగ్గర నుంచి ర్యాలీ బయలుదేరుతుందని సహకార బ్యాంకు ఉద్యోగులు, సొసైటీ ఉద్యోగులు, రైతులు, ఖాతాదారులందరూ తరలి రావాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల యూనియన్ నాయకులు సుఖదేవబాబు, జానకీరామ్‌రెడ్డి, అనంతపద్మనాభం పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

అనంతపురం టౌన్: రాప్తాడు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని తన స్వగృహంలో నియోజకవర్గంలోని హౌసింగ్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 26లోగా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అర్హుల జాబితాను పూర్తి చేయాలన్నారు. ప్రీ ఎన్టీఆర్ స్కీం కింద గతంలో నిర్మించుకున్న ఇళ్లకు మరమ్మతులకు గాను రూ.25 వేలు మంజూరు చేస్తున్నామని, అలాంటి వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలు, బిల్లుల చెల్లింపులో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పేదలకు ఇళ్ల పట్టాల మంజూరు కోసం స్థలాల సేకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ధర్మవరం ఆర్డీఓ బాలానాయక్, హౌసింగ్ ఈఈ శేషుబాబు, డీఈ మహబూబ్‌బాషా, తహసీల్దార్ అన్వర్‌హుసేన్, ఎంపీడీఓ ఓబుళమ్మ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

అనోఖా స్పోకెన్ ఇంగ్లీష్ A/C

■ ఇంగ్లీష్ రాకపోతే ఫీజు వాపస్. మా వద్ద ఇంగ్లీషు నేర్చుకుంటే బ్యాంక్ & అన్ని పోటీ పరీక్షల్లో మీరే నెంబర్: 1, సంప్ర : టవర్‌క్లాక్ దగ్గర, శ్రీరామ్ చిట్స్ ఎదురుగా, ATP. 9618220290, 8328557662. [A-597606]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-2567]

COMPUTER COURSES

■ M.S.Office, DTP, Tally. PGDCA, Auto Cad, C,C++Java,Oracle, •net & Web Designing, Sai Instituttte, 14/402, Kamalanagar, ATP, 9885738299. [A-3321]

Services

పిండిమిషన్లు అమ్మబడును

■ మా వద్ద గుజరాత్ పిండిమిషన్లు మెగా, చౌదరి, లినోవా, సబ్‌కో కంపెనీలకు సంబంధించిన పిండిమిషన్లు & 14'', 16'', 18'' రాళ్ళు లభించును. శ్రీ అన్నపూర్ణ ఏజెన్సీస్, Opp. పాత క్రిష్ణ టాకీస్, అనంతపురం. సెల్: 9849725822. [A-3297]

GOLD FINANCE

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

Wanted

WANTED

■ అనంతపురం నందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 5.6'' ఎత్తు. 10th పాస్/ఫెయిల్, ATP టౌన్ వాసులకు మాత్రమే. జీతం + ESI, P.F. అదనం. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-597610]

■ ATP, పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు పంపు బాయ్స్ & గర్ల్స్, 2 వీలర్ ఆయిల్ ఛేంజ్ చేయుటకు కావలెను. జీతం : 6 వేలు. Q: 10th పాస్. లోకల్ వారు మాత్రమే. సంప్ర: 7396778592, 9966712249. [A-597611]

■ హైదరాబాద్‌లో 5స్టార్ హోటల్స్‌లో సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీ: 12,000 -13,900 /-రూం+ భోజనం సౌకర్యం సాత్విక ఎ॥ ప్రైజెస్, రె॥బజార్, Sec. 9030276056, 9010365443. [H-693394]

■ Hyd. లో 5స్టార్ హోటల్‌లో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్, హెల్పర్స్ కా॥. వ: 18- 30, రూం+ మీల్స్ ఫ్రీ. జీ: 12-14,500 సాత్విక (ఎ) ప్రైజెస్, రెజిమెంటల్ బజార్, Sec. 8187842675. [H-691552]

■ తిరుపతిలోని Fitness Instituteలోయోగాట్రైనర్‌గాపనిచేయుటకుఅర్హత,అనుభవంకల్గినలేడియోగా ట్రైనర్ కావలెను.వ:18-40సం. భోజనం, వసతి కల్పించబడును.స్త్రీలకుమాత్రమే.9515686264. [T-2678]

■ అనంత న్యూస్ దినపత్రికలో పట్టణ, మండలాల్లో విలేకర్లు కావలెను. సంప్ర: న్యూ మమత హోటల్ ఎదురుగా, అనంతపురం. ఇంటర్వ్యూ తేది : 28-08-2017, సెల్ : 9490391626 [A-2570]

■ ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5-8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ డా॥ రెడ్డీస్ ఫౌండేషన్ (GROW) వారు యువతీ యువకులకు ఉద్యోగ నైపుణ్యం నందు శిక్షణ ఇచ్చి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడును. 7032649941, 7032905408. [A-597578]

■ హైదరాబాద్ సమీపంలో గల కంపెనీలో మరియు ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు హెల్పర్స్, ప్యాకర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (చదువు, అనుభవం అవసరం లేదు) రూం + భోజనం ఫ్రీ, జీతం: 10-12 వేలు, కడప - 97039 28465. [L-598097]

■ నంద్యాల, బనగానపల్లె, ఎర్రగుంట్ల, తాడిపత్రి, నెల్లూరు, తిరుపతి సమీపంలో గల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20-45, 8 గం॥లు డ్యూటీ, జీతం: 8-10 వేలు, రూం + భోజనం ఫ్రీ, సెల్: 97050 94215. [L-598181]

■ **Wanted Experienced Primary** School Lady Co-ordinator, Qualified Lady Biology Teacher and Primary Mother Teachers & Immediately. Contact : Yasoda Concept School, Dharmavaram. Cell: 9391218899, 8328193827. [A-2569]

■ అనంతపురం నందు జాబ్ చేయుటకు టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచింగ్ ఫ్యాకల్టీ, కంప్యూటర్ ఆపరేటర్స్, ANM, GNM, వార్డెన్స్, ట్యూటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్స్, Tally అకౌంటెంట్స్ అర్జెంటుగా కావలెను & చదువు లేనివారికి హౌస్ కీపింగ్, ఆయాలు, ఆఫీస్ బాయ్స్ కావలెను. సెల్: 8297269022, 8297196353. [A-8476]

→ అద్దెకు
→ అమ్మకం
→ రియల్ ఎస్టేట్
→ ఫర్నీచర్స్
→ ఆటోమొబైల్
→ కంప్యూటర్స్
→ సర్వీసెస్
→ కావలెను

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!

క్లాసిఫైడ్
4 లైన్లు రూ॥ 170/-
అదనపు లైను రూ॥ 50/-

ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం

ప్రాంతీయ కార్యాలయం : సాక్షి తెలుగు దినపత్రి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ పైన, రాజు రోడ్డు, అనంతపురము.

ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587, GUNTAKAL : 9010223701, TADIPATRI : 9912220722
MADAKASIRA : 9010200238, KADIRI : 9010593486, RAYADURG : 9010470185

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇసుక మాఫియాపై నిఘా

- అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయండి
- బెల్టుషాపుల తొలగింపునకు కఠిన చర్యలు
- అధికారులకు సీఎస్ దినేశ్‌కుమార్ ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జి.వీరపాండియన్, పక్కన జేసీ-2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్, డీఎఫ్‌ఓ చంద్రశేఖర్, డీఆర్‌ఓ సి.మల్లీశ్వరిదేవి

అనంతపురం అర్బన్:

జిల్లాలో ఇసుక మాఫియాకు చెక్‌పెట్టేందుకు ప్రత్యేక నిఘా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) దినేష్‌కుమార్ కలెక్టర్ జి.వీరపాండియన్‌ను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుంచి ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలన్నారు. చెక్‌పోస్టులు, సీసీ కెమెరాలు ఏర్పాటు వంటి చర్యలతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఇసుక విక్రయంపై 1100 నంబర్‌కు ఫోన్ చేసే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బెల్టుషాపులు పూర్తిగా నిర్మూలించాలన్నారు. 'వనం - మనం' కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల్లో 90 శాతం బతికించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల ద్వారా మొక్కలు సరఫరా చేయాలన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అమలు, ఎన్టీఆర్ జలసిరి-2, ఉద్యానవన అవెన్యూ ప్లాంటేషన్‌లోనూ పురోగతి చూపాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దన్నారు.

ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నాం : కలెక్టర్

కార్యక్రమాల అమలులో ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ తెలిపారు. 'వనం - మనం' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1.06 కోట్ల మొక్కలకు గానూ 10.50 లక్షల మొక్కలు నాటామన్నారు. మిగిలిన మొక్కలను వివిధ శాఖల ఆధ్వర్యంలో నాటేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణం వేగవంతం చేస్తున్నామన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 1,800 రీచార్జ్ నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. సమావేశంలో జేసీ-2 ఖాజా మొహిద్దీన్, డీఎఫ్‌ఓ చంద్రశేఖర్, డీఆర్వో సి.మల్లీశ్వరిదేవి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రఘునాథ్, డ్వామా పీడీ నాగభూషణం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శం





టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూష్పాంజలి ఘటిస్తున్న జేసీ-2 ఖాజా మొహిద్దీన్, డీఆర్‌ఓ, అధికారులు

అనంతపురం అర్బన్: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జేసీ-2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్, డీఆర్‌ఓ సి.మల్లీశ్వరిదేవి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రకాశం పంతులు 145వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జేసీ-2, డీఆర్‌ఓ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు స్వేచ్ఛాయుత జీవితం గడుపుతున్నారంటే ఆ నాటి స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమేనన్నారు. ప్రకాశం పంతులు సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఏఓ విజయలక్ష్మి, పర్యవేక్షకులు వరదరాజులు, వరప్రసాద్, సుబ్బయ్య, సమాచార శాఖ ఏడీ కె.జయమ్మ, 'మీ కోసం' ఇన్‌చార్జి అనుపమ పాల్గొన్నారు.

కమలేష్ చంద్ర కమిటీ నివేదిక అమలు చేయాలి

అనంతపురం రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లను దశల వారీగా పరిష్కరించేందుకు తపాలా శాఖ ముఖ్యకార్యదర్శి హామీ ఇచ్చినట్లు తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రిష్ణయ్యయాదవ్ బుధవారం తెలిపారు. అందులో భాగంగానే సమ్మెను విరమించినట్లు ఆయన చెప్పారు. త్వరతగతిన డిమాండ్లను పరిష్కరించకుంటే మరోమారు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నేటి నుంచి ఉద్యోగులు విధులకు హాజరు కావాలని కోరారు.

ట్రాన్స్‌కో ఉద్యోగుల బాహాబాహీ

హిందూపురం అర్బన్/హిందూపురం రూరల్: లైన్‌మన్ నియాకం విషయంలో ట్రాన్స్‌కో ఏడీ, లైన్ ఇన్‌స్పెక్టర్ పంతానికి పోయి బజారున పడ్డారు. తమ వారికే ఆ పోస్టు ఇవ్వాలంటూ వ్యక్తిగత దూషణలకు పోయి ఇరువర్గాల వారూ కొట్టుకునేంత పని చేశారు. వివరాల్లోకెళితే...కాంట్రాక్ట్ సిబ్బంది నియామకంలో భాగంగా చిలమత్తూరు లైన్‌మన్ వెంకటరమణరెడ్డి కుమారుడు రాజశేఖర్‌రెడ్డికి ఖాళీగా ఉన్న లైన్‌మన్ పోస్టు ఇవ్వాలని లైన్ ఇన్‌పెక్టర్ లక్ష్మీనాయక్ పట్టుబట్టారు. అయితే రూరల్ ఏడీ సాకే రామకృష్ణ తన సమీప బంధువుకు ఈ పోస్టును ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఇరువర్గాల వారూ ఇదివరకే బాహాబాహీకి దిగారు. లక్ష్మీనాయక్ తనను దుర్భాషలాడి, అసభ్యకరంగా ప్రవర్తించాడని ఏడీ రామకృష్ణ ఈ నెల ఒకటో తేదీన వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డీఈ శేషగిరిరావుకు ఏడీ ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి హిందూపురంలోని ట్రాన్స్‌కో డివిజనల్ కార్యాలయంలో డీఈ శేషగిరిరావు, ఎస్సీ, ఎస్టీ జిల్లా రీజినల్ కార్యదర్శి గంగన్న, ఏడీలు, ఏఈలు సిబ్బందితో విచారణ చేపట్టారు. లైన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనాయక్‌కు మద్దతుగా డివిజన్‌లోని లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు డీఈ కార్యాయంలో బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో విచారణకు వచ్చిన రీజినల్ కార్యదర్శి గంగన్న లైన్‌మెన్లను సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా లక్ష్మీనాయక్ కల్పించుకున్నాడు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ తార స్థాయికి చేరుకుని దుర్భాషలకు దిగడంతో కాసేపు గందరగోళం నెలకొంది. అధికారులు వెంటనే అందరినీ బయటకు పంపి తలుపులు మూసేవేశారు.

గుల్జార్ పేట్.. జరదేఖ్ !





- గుల్జార్‌పేటలో పారిశుద్ధ్యం.. అధ్వానం
- పందుల బెడద
- కాలువల్లో పూడిక తీయని వైనం

అనంతపురం న్యూసిటీ:

నగరపాలక సంస్థకు కూతవేటు దూరంలో ఉండే గుల్జార్‌పేట (17వ డివిజన్)లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ఏ వీధిలో చూసినా పందులు స్వైర్య విహారం చేస్తున్నాయి. కాలువల్లో పూడిక, చెత్తను ఎప్పటికప్పుడు తీయకపోవడంతో వీధుల్లోకి వెళితే చాలు.. దుర్వాసన వెదజల్లుతుంది. అసలే సీజనల్ వ్యాధులు సోకే కాలం కావడంతో ఎక్కడ రోగాల బారిన పడుతామోనని స్థానికులు వాపోతున్నారు.

పందులే..పందులు: గుల్జార్‌పేటలో ప్రధానంగా పందుల బెడద అధికంగా ఉంది. పెద్ద సంఖ్యలో పందులు ఇళ్ల ముందున్న కాలువ వద్ద తిష్టవేస్తున్నాయి. ఎక్సైజ్ కార్యాలయం సమీపంలో ఉన్న ఖాళీ స్థలం పందులకు ఆవాసాలుగా మారాయి. స్కావెంజర్‌లేన్‌లు అధికంగా ఉండటం ప్రజలు పెద్ద సమస్యగా మారింది. పందులు ఆ ప్రాంతాల్లో తిష్టవేస్తున్నాయి. చిన్నారులపై ఎక్కడ దాడి చేస్తాయోనన్న భయాందోళనలో ప్రజలున్నారు. చాలాసార్లు నగరపాలక సంస్థ అధికారులకు చెప్పినా ఫలితం లేకుండా పోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పూడికతీత నిల్ : నగరంలో పూడికతీత పనులు చేపడుతున్నామంటూ నగరపాలక సంస్థ అధికారులు నానా హంగామా చేస్తున్నా..ఈ డివిజన్‌లో మాత్రం ఆ పరిస్థితి కన్పించడం లేదు. ఎప్పటికప్పుడు కాలువల్లో పూడికతీయకపోవడంతో అవి మురుగుతో నిండి రోడ్డుపైనే మురుగునీరు నిలుస్తోంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.

పందులంటే భయం

పందులు పదుల సంఖ్యలో వస్తున్నాయి. చిన్నారులపై ఎక్కడిదాడి చేస్తాయోనని భయంగా ఉంది. దోమలు అధికంగా ఉన్నాయి. మునిసిపాలిటీల్లో పందుల బెడద తగ్గించాలి. అలాగే కాలువల్లో చెత్తా చెదారం తీయించాలి.
– శోభ, స్థానికురాలు

'ఎంపవర్ ఇండియా'పై అవగాహన ర్యాలీ



ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిసిన శ్రీచైతన్య విద్యార్థులు

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక రుద్రంపేట సమీపంలోని శ్రీచైతన్య రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు బుధవారం 'ఎంపవర్ ఇండియా' అనే కార్యక్రమంపై నగరంలో ర్యాలీ నిర్వహించారు. అన్ని రంగాల్లోనూ అన్ని విధాలా అభివృద్ధి చేయడం ఎలాగో అవగాహన చేసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి అన్నారు. సప్తగిరి సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్ వరకు చేరుకుంది. అక్కడ డీఆర్‌ఓ మల్లీశ్వరిదేవికి వినతిపత్రం అందజేశారు. అక్కడి నుంచి ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగరావు, ఎగ్జిక్యూటివ్ డీన్ రాధాకృష్ణ, డీన్ అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైడ్‌వాల్ పొడవు పెంచండి

అనంతపురం న్యూసిటీ: సూర్యనగర్ రోడ్డులో ఉన్న సైడ్‌వాల్ పొడవు పెంచి నిర్మాణం చేపట్టాలని కమిషనర్ పీవీవీఎస్ మూర్తి ఏఈ హేమచంద్రను ఆదేశించారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. సూర్యనగర్ రోడ్డులో సైడ్‌వాల్ పొడవు తక్కువ ఉండటాన్ని గమనించి గోడ పొడవు పెంచాలన్నారు. అనంతరం శ్రీకంఠం సర్కిల్‌లో పూడికతీత పనులు చేయించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, డీఈలు నరసింహం, సుధారాణి ఉన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు డీఏ వర్తింపజేయండి

అనంతపురం మెడికల్: వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న అన్ని కేడర్ల కాంట్రాక్ట్ ఉద్యోగులకు డీఏను వర్తింపజేయాలని ఏపీ తెలుగునాడు మెడికల్ హెల్త్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మన్న, కార్యదర్శి నాగరాజు కోరారు. ఈ మేరకు బుధవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణకు వినతిపత్రం ఇచ్చారు.

ఓటమి భయంతోనే టీడీపీ గూండాల దాడి

అనంతపురం: ఓటమి భయంతోనే నంద్యాల ఉప ఎన్నికల సందర్భంలో టీడీపీ గూండాలతో దాడి చేయించారని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నదీంఅహమ్మద్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ముఖ్యమంత్రి పాలనపై నంద్యాల ప్రజలు ముఖ్యంగా ముస్లింలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని భావించే అక్కసుతో కౌన్సిలర్ అబ్దుల్‌కలాంపై దాడి చేశారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనకు చరమగీతం పాడడం నంద్యాల నుంచే ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్ట్

అనంతపురం సెంట్రల్: కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులోని సిగరెట్ షాపులో బెల్టుషాపు నిర్వహిస్తున్న గుజ్జల ఆంజనేయులును అరెస్ట్ చేసినట్లు నాల్గవ పట్టణ సీఐ శ్యామరావు తెలిపారు. అతడి నుంచి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

'విజ్ఞాన్'లో ఫ్రెషర్స్ డే

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. డీఎస్పీ మహబూబ్ బాషా ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు మేనేజర్ రామాంజనేయులు, డాక్టర్ శ్రీనివాసులు, కళాశాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

'మా స్థలాలు కాపాడండి'

అనంతపురం సెంట్రల్: బుక్కరాయసముద్రం మండలం గోవిందంపల్లి పంచాయతీ పొలంలో 1987లో రిజిస్టర్ చేయించుకున్న తమ ఇంటి స్థలాలను కొందరు బీజేపీ భూకబ్జాదారులు ఆక్రమించారని బ్రాహ్మణులు, పురోహితులు, వంటవాళ్లు జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్, నాయకులు మల్లికార్జున, ఏఎల్ఎన్ శాస్త్రి, సత్యనారాయణ, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యాలు

అనంతపురం కల్చరల్: నగరానికి చెందిన గురుకృప నృత్యకళానికేతన్ పట్నం శివప్రసాద్ శిష్య బృందం రంగప్రవేశ కార్యక్రమం ఆసక్తికరంగా సాగింది. బుధవారం రాత్రి స్థానిక శారదా శంకర మఠంలో జరిగిన నాట్య ప్రవేశ కార్యక్రమంలో చిన్నారులు మనోజ్ఞ, మనస్వి అరంగేట్రం చేశారు. అన్నమాచార్య కీర్తనలు, రామాయణ శబ్దం, వినాయక కౌతం తదితర వాటిపై చిన్నారుల అభినయం అలరించింది. అలాగే విశ్వనాథ్, సంతోషిణి సహనాట్యాలతో ఆకట్టుకున్నారు.

మట్టి ప్రతిమలు పూజిద్దాం

అనంతపురం రూరల్: ఎరా ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం వినాయకచవితి పండగను నిర్వహించారు. విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలపై వివరించారు. మట్టి వినాయకులనే పూజిద్దాం పర్యవరణాన్ని కాపాడదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి వారి తల్లిదండ్రులకు పంపించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అరుణ్‌కుమార్‌రెడ్డి, డీన్ పీవీ నరసింహారావు, కుశల్ రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో మహాగణపతి

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక గుత్తిరోడ్డులోని మాంటిస్సోరి స్మార్ట్ స్కూల్‌లో బుధవారం ముందస్తు వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వినాయకుడి జన్మవృత్తాంతం, ఘనాదిపత్యం తదితర వాటిని వివిధ వేషధారణల్లో విద్యార్థులు దృశ్య రూపకాన్ని కన్నులపండుగగా ప్రదర్శించారు. మట్టి వినాయకులను తయారు చేసిన చిన్నారులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యా సంస్థల కార్యదర్శి కె.మాధవి పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి ఆదర్శనీయులు



నివాళులర్పిస్తున్న డ్వామా పీడీ నాగభూషణం



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డీఎస్‌ఓ టి.శివరాంప్రసాద్

అనంతపురం సాక్షిబృందం : ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు ఆదర్శనీయులని పలువురు అధికారులు, నాయకులు పేర్కొన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని నగరంలో పలు చోట్ల ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. డ్వామా కార్యాలయంలో పీడీ నాగభూషణం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గౌసుమొద్దీన్, జిల్లా సరఫరాల కార్యాలయంలో జిల్లా సరఫరాల అధికారి టి.శివరాంప్రసాద్, ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్. రంగస్వామి, జేఎన్‌టీయూలో రెక్టార్ ప్రొఫెసర్ డి.సుబ్బారావు, నగరపాలక సంస్థలో మేయర్ స్వరూప, రామనగర్‌లోని కో ఆపరేటివ్ శిక్షణా కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు అధికారులు, నాయకులు పాల్గొని మాట్లాడారు. యువత ఆంధ్రకేసరి అడుగుజాడల్లో నడవాలన్నారు.

వెండితెర — తెలుగు/హిందీ/ఇంగ్లీష్

అనంతపురం

ఎస్వీ సినీమాక్స్	జయ జానకీ నాయక
గౌరి	ఫిదా
నీలిమ	అమీ తుమీ
త్రివేణి	వివేకం
తరంగణి	ఆనందోబ్రహ్మ
తేజస్విని	ఏ జంటిల్మన్
శాంతి	నేనే రాజు నేనే మంత్రి
సుధ	జయ జానకీ నాయక
గాయత్రి	1947 ఇండిపెండెన్స్ సపరేషన్ (హిందీ)
గంగ	లై
గౌతమి	గౌతమ్‌నంద



సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక చేరడంలో ఏమైనా ఇబ్బందులున్నా మరియు సాక్షి దినపత్రికకు బదులుగా ఇతర దినపత్రికలు ఏమైనా వస్తున్న యెడల ప్రక్కన ఫోన్ నంబర్లకు ఉ॥ 7 గం॥ నుండి రా॥ 8 గం॥లలోపు తెలుపగలరు.
వి. రవీంద్ర (ACO) - 9154488366
వై.ఎస్. ఎర్రిస్వామి (ACO) - 9491720077
డి. సూర్యప్రకాష్‌రెడ్డి (SR) - 9493118739
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరి 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకావు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అధమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ప్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డివార్

44. థర్మాస్ ప్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అధమ పరావర్తనం
2) అధమ శోషణం, అధమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అధమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంతో ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 2	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.



Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648δ 2) δ24688δ
3) δ26488δ 4) δ28648δ
5) δ26848δ

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.

23) 5; None of the expression follows.


24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.


25) 4; $V > W \geq X > Z$. Hence, $V > Z$

విద్యా, ఉద్యోగ సమాచారం; ప్రవేశాలు, ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్స్ కోసం క్లిక్ చేయండి..
www.sakshieducation.com

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి







నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి




దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



అనంతపురం | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

అనంత జయకేతనం



తలపడుతున్న అనంత, విశాఖ జట్లు



రెండో స్థానంలో నిలిచిన విశాఖపట్టణం జట్టు

- వరుసగా రెండవసారి టైటిల్ సొంతం చేసుకున్న వైనం
- ముగిసిన అండర్–14 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

అనంతపురం సప్తగిరిసర్కిల్:

అండర్–14 రాష్ట్రస్థాయి సబ్–జూనియర్స్ విజేతగా అనంత బాలుర జట్టు నిలిచింది. బుధవారం స్థానిక అనంత క్రీడాగ్రామంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విశాఖపట్టణం జట్టును 3–0 తేడాతో ఓడించి విజేతగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభం నుంచే అనంత జట్టు ఆధిక్యం ప్రదర్శించింది. మొదటి హాఫ్‌టైం మొదటి సెషన్‌లోనే జట్టు సారథి మధుబాబు తొలి గోల్ సాధించాడు. రెండో హాఫ్‌టైంలో మూడు, నాలుగు సెషన్లలో రాజ్‌కుమార్, రంగస్వామి గోల్స్ చేయడంతో అనంత జట్టు 3–0 తేడాతో గెలిచింది. విశాఖపట్టణం క్రీడాకారులు రెండో హాఫ్ టైంలో అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. కడప జట్టు మూడోస్థానంతో సరిపెట్టుకుంది.

జాతీయ స్థాయిలో విజేతగా నిలవాలి

ఆంధ్రజట్టు జాతీయ స్థాయిలో విజేతగా నిలవాలని ఆన్‌సెట్ సీఈఓ వెంకటేశం ఆకాంక్షించారు. బుధవారం సాయంత్రం స్థానిక అనంత క్రీడాగ్రామంలో అండర్–14 3వ రాష్ట్రస్థాయి టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఆయన, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీరాములు, ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్, సీఐ తబ్రేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలకృష్ణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు. విజేత జట్టుకు సీఐ తబ్రేజ్ రూ.5 వేలు, అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించిన క్రీడాకారుడు ప్రణీత్‌కు రూ.వెయ్యి అందించారు. టోర్నీ ఉత్తమ ఆటగాడిగా అనంత జట్టుకు చెందిన మహమ్మద్ కైఫ్, బెస్ట్ గోల్ కీపర్‌గా అనంతకు చెందిన నరసింహ ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ట్రెజరర్ భాస్కర్ రెడ్డి, ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్ మేనేజర్ సురేంద్ర, ఆర్డీటీ వైద్యుడు సయ్యద్ హుస్సేన్, కోచ్‌లు దాదాఖలందర్, మను, రియాజ్, దాదా ఖలందర్, కృష్ణమూర్తి, రామాంజినేయులు పాల్గొన్నారు.

మ్యాచ్‌ల వివరాలు..

- ఉత్కంఠగా సాగిన మొదటి సెమీస్‌లో అనంతపురం, కడప జట్లు మొదటి హాఫ్‌టైంలో చెరో గోల్ చేశాయి. రెండోహాఫ్‌లో అనంత జట్టు రెండో గోల్ సాధించి ఫైనల్‌కు చేరింది.
- ఏకపక్షంగా సాగిన రెండో సెమీస్‌లో చిత్తూరు జట్టుపై విశాఖపట్టణం జట్టు 3–1 తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరింది.
- మూడోస్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో చిత్తూరుపై కడప జట్టు 4–0 తేడాతో విజయం సాధించింది.

జాతీయ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- జాతీయ రెడ్ల ఐక్యవేదిక అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

ధర్మవరం టౌన్: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉన్న రెడ్డి సామాజిక వర్గం అభివృద్ధి కోసం జాతీయ రెడ్ల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించి ఆదుకోవాలని జాతీయ రెడ్ల ఐక్యవేదిక కార్పొరేషన్ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ధర్మవరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఏపీ,తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 2 కోట్లకు పైగా రెడ్డి సోదరులు ఉన్నారన్నారు. అయితే అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నారని ఆవేదన చెందారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణాలో సీఎం కేసీఆర్ రెడ్డి భవన్ కోసం పది ఎకరాలు కేటాయించి, రూ.10 కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తున్నామన్నారు. అదే తరహాలో ఏపీలో కూడా సీఎం చంద్రబాబు స్పందించి ఆదుకోవాలని కోరారు. రెడ్ల సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెలలో ఢిల్లీలో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కామాటం శేషాద్రి రెడ్డి, అల్లుగూటి నారాయణరెడ్డి, చందమూరి శివారెడ్డి, కృపాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతీయ రెడ్ల ఐక్య వేదిక అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

నగరంలో వర్షం





అనంతపురం: నగరంలో బుధవారం రాత్రి వర్షం కురిసింది. సాయంత్రం నుంచే మేఘావృతమైంది. రాత్రి 8.30 గంటల ప్రాంతంలో వాన పడింది. సుమారు అరగంటకు పైగా కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. గుల్జార్‌పేట, రాజురోడ్డు, శ్రీకంఠంసర్కిల్, సప్తగిరిసర్కిల్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయాయి. ఆయా కాలనీల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

నేడు జెడ్పీలో స్టాండింగ్ కమిటీ సమావేశం

అనంతపురం సిటీ: జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటి సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ సీఈఓ సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధనం ఇచ్చేందుకు తగిన సమాచారంతో అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

గోపాలమిత్రలతో చర్చలకు సిద్ధం

సాక్షి ఎఫెక్ట్..

అనంతపురం అగ్రికల్చర్: సమస్య పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నందున చర్చలకు రావాలని గోపాలమిత్రలను ఆహ్వానించినట్టు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (డీఎల్‌డీఏ) ఎగ్జిక్యూటివ్ అధికారి (ఈఓ) డాక్టర్ ఎన్.తిరుపాలరెడ్డి బుధవారం తెలిపారు. గోపాలమిత్రల సమస్యపై 'గోపాల.. గోవింద' శీర్షికతో బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఈఓ స్పందించారు. గోపాల మిత్రలకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వారు చర్చలకు వస్తే మాట్లాడి ఏపీఎల్‌డీఏ సీఈఓతో కూడా మాట్లాడిస్తామని చెప్పారు. అయితే గోపాలమిత్రలు చర్చలకు రావడానికి వెనుకాడుతున్నట్లు కనిపిస్తోందన్నారు. మరోసారి పునరాలోచించాలని సూచించారు. ధర్నాలో కొందరు పనిచేస్తున్న వారు కూడా పాల్గొంటున్నారు.. వారు కూడా రెండు నెలల పాటు విధుల్లోకి రాకపోతే డీఎల్‌డీఏ కమిటీ తీర్మానం మేరకు చర్యలు ఉంటాయని తెలిపారు. ముందస్తు సమాచారం ఇవ్వడంతో పాటు రెండు నెలల పాటు విధులకు హాజరు కాకపోవడంతో తీర్మానం ప్రకారం రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు 66 మందిని తొలగించామన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి ఆదేశాల మేరకు కొత్తగా 30 మందిని తీసుకున్నామన్నారు. త్రిసభ్య కమిటీ నివేదిక ఆదేశించినా, చర్చల్లో సానుకూల ఫలితాలు వచ్చినా తొలగించిన వారిని తీసుకునేందుకు ఖాళీలు ఉన్నాయని చెప్పారు.

జాతీయ క్రీడా దినోత్సవ జిల్లాస్థాయి క్రీడాపోటీలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 27, 28 తేదీల్లో క్రీడా పోటీలు ఉంటాయని చెప్పారు. అనంతరం 29న ఉదయం నగరంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ ఉంటుందన్నారు. సాయంత్రం స్థానిక ఇండోర్ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు సన్మానం, క్రీడా దినోత్సవసభ ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. వివరాలకు అథ్లెటిక్స్–72073 84486, వాలీబాల్–80990 55553, బాక్సింగ్–90525 75995, కబడ్డీ–98853 06643, బాస్కెట్‌బాల్–94418 25897 నంబర్లు సంప్రదించాలన్నారు.

తేదీ	క్రీడా విభాగం	ప్రదేశం
27-08-17	అథ్లెటిక్స్, వాలీబాల్	నీలం సంజీవరెడ్డి క్రీడామైదానం
27-08-17	బాక్సింగ్(బాలురు), బాస్కెట్‌బాల్	ఇండోర్ స్టేడియం అనంతపురం
28-08-17	కబడ్డీ	ఇండోర్ స్టేడియం అనంతపురం

టీబీ డ్యాం నీటి మట్టం

ప్రస్తుతం	
నీటిమట్టం	: 1618.31 అడుగులు
ఇన్‌ఫ్లో	: 4327 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 700 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 53.775 టీఎంసీలు
గత ఏడాది	
నీటిమట్టం	: 1617.89 అడుగులు
ఇన్‌ఫ్లో	: 9588 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 8384 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.703 టీఎంసీలు





మట్టిగణపతిం భజే

◆ మట్టి విగ్రహాలే ముద్దు... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు

◆ పర్యావరణంపై అవగాహన పెంచుతున్న స్వచ్ఛంద సంస్థలు

మట్టిమేలు తలపెట్టాలంటూ 'సాక్షి' ప్రచారం

విరుద్ధ రూపాల్లో పూజలు తగదు



శాస్త్రానుసరంగా విఘ్నేశ్వరునికి ఎన్నో రూపాలు ఉన్నాయి. అలాంటి రూపాలనే మట్టితో చేసి పూజలు చేయడం వల్ల సత్వర ఫలితాలు కల్గుతాయి. అయితే వికృతరూపాల్లో వినాయకుడి విగ్రహాలను రూపొందించి పూజలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. భక్తి శ్రద్ధలతో పూజలు చేయాల్సిన గణపతికి నిండైన ఆకారంలో శాంతిస్వరూపుడిగాను, అనుగ్రహపతి రూపాల్లో పూజలు చేస్తే గణాధిపతి అనుగ్రహం కల్గుతుంది.

–సునీల్‌శర్మ, వేదపండితుడు, హిందూపురం

వింతపోకడలు శాస్త్ర విరుద్ధం



శాస్త్రాల్లో గణపతికి ఒక రూపం సూచించారు. ఆ రూపాల్లో పూజలు చేయడమే ఉత్తమం. అలాకాకుండా వింతపోకడలతో, సినియా హీరోల వేషధారణల్లో విగ్రహాలు తయారుచేసి పూజించడం సరికాదు. ఈ విషయాన్ని హిందూ సురక్షా సమితి ద్వారా ప్రచారం చేస్తున్నాం.

– రవి, హిందూసురక్షాసమితి అధ్యక్షుడు, హిందూపురం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తెరగాలి. అయితే చాలా ఏళ్లగా ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారవుతున్న గణపతి విగ్రహాలే వస్తుండడంతో జల కాలుష్యం అధికమవుతోంది. అందువల్లే మేము అనేక సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రజలకు ఉచితంగా అందిస్తున్నాము. ఈసారి సుమారు రెండు వేల విగ్రహాలను వితరణ చేస్తున్నాం.

–చంద్రశేఖరరెడ్డి, సాయి అప్నా డ్రైవింగ్ స్కూల్



మట్టి గణపతి విగ్రహాలను కొనుగోలు చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్:

ప్రపంచానికి ఆధ్యాత్మిక మార్గాన్ని పరిచయం చేసిన మన సంస్కృతీ సంప్రదాయాల్లో ప్రధాన భాగమైన పండుగలన్నీ ప్రకృతితో మమేకమైనవే. వినాయక చవితి కూడా అందులో భాగమే. గతంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించి అనంతరం నీళ్లల్లో నిమజ్జనం చేసేవారు. కాలం మారింది... పైపై మెరుగుల ఆకర్షణకే ప్రాధాన్యం పెరిగింది. దీంతో పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ హల్‌చల్ చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా మార్కెట్‌లోకి వస్తున్న లక్షలాది వినాయక విగ్రహాల్లో 80 శాతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవే కావడంతో వాటిని నిమజ్జనం చేస్తున్న కుంటలు, చెరువులు, బావులు కలుషితమై పోతున్నాయి. దీంతో పర్యావరణానికి, తద్వారా మానవాళికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు మట్టి వినాయకుల ఆవశ్యకతను గుర్తించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈక్రమంలోనే మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తూ జనాన్ని ప్రోత్సహిస్తున్నారు.




ధరలు కూడా తక్కువ

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాలతో పోలిస్తే మట్టివిగ్రహాల ధరలు కూడా బాగా తక్కువనే చెప్పాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వేలల్లో పలుకుతుండగా..మట్టి విగ్రహాలు మాత్రం వందల రూపాయల్లోనే లభిస్తున్నాయి. కలకత్తా నుంచి నగరానికి విచ్చేసిన ఓ వ్యాపారి టవర్‌క్లాక్ వద్ద మట్టి వినాయకులను విక్రయిస్తున్నాడు. సైజును బట్టి రూ.250 నుంచి రూ.2000 వరకు ప్రజలకు విక్రయిస్తున్నాడు. అలాగే చిన్న సైజులో ఉండేవి కొన్ని సంస్థల వారు లాభాపేక్ష లేకుండా కేవలం రూ.5 నుంచి రూ.10 విక్రయిస్తున్నారు.

ఉచితానికి శ్రీకారం

మట్టి వినాయక విగ్రహాల వల్లే జరిగే మేలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాయి. ఏడెనిమిదేళ్ల కిందటే పురుషోత్తమ రెడ్డి అనే వ్యక్తి మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఆయన బాటలోనే అనేక సంస్థల వారు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి చుట్టుపక్కల పల్లెల నుంచి మట్టిని సేకరించి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు.





ఉచిత పంపిణీకి సిద్ధంగా ఉంచిన మట్టి గణపతి విగ్రహాలు

నేడు మట్టి వినాయకుల పంపిణీ

టీటీడీ ధర్మప్రచార మండలి జిల్లా అధ్యక్షుడు శ్రీపాద వేణు ఆధ్వర్యంలో నేడు అనంతపురంలోని సరోజినీరోడ్డులో ఉదయం 9 గంటలకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా స్థానిక హౌసింగ్‌బోర్డులోని శ్రీసాయి అప్న డ్రైవింగ్‌స్కూల్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల రెడ్డి పంపిణీ చేస్తారని నిర్వాహకులు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఇక టవర్ క్లాక్ వద్ద అవినీతి వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సాయంత్రం 4.30 గంటలకు విగ్రహాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే మరికొన్ని సంస్థలు పాతూరు, కమలానగర్ తదితర చోట్ల మట్టివినాయక విగ్రహాలను ఉచిత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాయి.



విఘ్నేశ్వరున్ని ఇలా పూజిద్దాం

భాద్రపద చవితి నాడు వచ్చే వినాయక వ్రతాన్ని అత్యంత నిష్ఠగా ఆచరించాలి. ఉదయం ఇంటిల్లిపాదీ తలంటు స్నానాలు చేసి, ఇంటికి మామిడాకులు కట్టుకోవాలి. మట్టితో చేసిన గణపతి విగ్రహాన్ని చక్కగా అలంకరించుకుని పీటపై పెట్టి సిద్ధం చేసుకోవాలి. దీపారాధన, ఘంటానాదం చేస్తూ వినాయక శ్లోకంతో వ్రతాన్ని ఆరభించాలి. అదేవిధంగా పసుపు, గంధంతో చిన్న వినాయకుని ప్రతిమను కూడా ఏర్పాటు చేసుకుని వ్రతమాచరించాలి. గజాననునికి అత్యంత ఇష్టమైన వివిధ రకాలు ఆకులు, పూలు, గరికతో పాటు పసుపు, కుంకుమలతో పూజించాలి. పూజ అనంతరం వ్రత విశిష్టతను తెలిపే కథలను పురోహితుడు చదువుతుండగా శ్రద్ధగా వినాలి. అనంతరం నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి, భక్తిశ్రద్ధలతో స్వీకరించాలని శాస్త్రం చెపుతోంది. బేసి సంఖ్య వచ్చేవిధంగా కనీసం మూడు చోట్లకయినా వెళ్లి వినాయక విగ్రహాల ఎదుట గుంజీలతో నీరాజనాలర్పించాలని పురోహితులు చెబుతున్నారు.

అవగాహన మరింత పెరగాలి



అరభి సంస్థ ద్వారా మేము అనేక సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై అవగాహన పెంచే అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నాం. నాటకాలను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నాం. ఇదే విషయంతో సాయిబాబా డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలసి రూపొందించిన ప్రదర్శనకు నంది అవార్డు కూడా వచ్చింది. వాతావరణ, జల కాలుష్యాలను తగ్గించుకోకపోతే రానున్న తరాలకు ముప్పు తప్పదు.

– సుబ్రమణ్యం, రచయిత, పర్యావరణ ప్రేమికులు

శాస్త ప్రకారం చేయాలి



విఘ్నేశ్వరుని పూజ శాస్త్రం చెప్పిన ప్రకారమే చేయాలి. మేము టీటీడీ తరఫున శాస్త్రానుసారమే వినాయక ప్రతిమలను తయారు చేసి ప్రజలకు ఐదేళ్లుగా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. కొందరు మాత్రం ప్రకృతి విరుద్ధంగా రసాయనాలతో విగ్రహాలు తయారు చేస్తున్నారు. దీంతో జల కాలుష్యం పెరిగిపోతోంది.

– శ్రీపాద వేణు, ధర్మప్రచార మండలి అధ్యక్షుడు, అనంతపురం

మట్టి వినాయకులనే కొంటున్నాం



గతంలో మేము రంగుల వినాయకులను కొనేవాళ్లం. చూడంగానే ముద్దుగా ఉంటాడని ఇంట్లో వాళ్లందరూ వాటినే ఇష్టపడేవారు. రానురానూ మట్టి వినాయకుల విగ్రహాల ప్రాధాన్యం తెలిసొచ్చింది. ఇపుడు మేమే కాదు...మా బంధువులంతా మట్టి విగ్రహాలకే మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్ తరాల వారికి ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వల్ల కలిగే నష్టాలు తగ్గాలంటే అందరూ మట్టి ప్రతిమలనే వాడాలి.

– మాధవి, గృహిణి, తపోవనం

ఉత్సవాల్లో జాగ్రత్తలు తప్పనిసరి



విద్యుత్‌శాఖ డీఈ ఎస్.నారాయణనాయక్

అనంతపురం అగ్రికల్చర్:

వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అనంతపురం డివిజన్ డీఈ ఎస్.నారాయణనాయక్ తెలిపారు. మంటపాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ విద్యుత్ సరఫరా కోసం సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్, సెక్షన్ ఆఫీసు, పాతవూరు పవర్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్, సర్కిల్ ఆఫీసుల్లో ఎక్కడైనా సంప్రదించవచ్చన్నారు. తాత్కాలిక సరఫరా కింద సర్వీసు కోసం అనుమతి తీసుకుని డీడీ రూపంలో డబ్బు చెల్లించాలన్నారు. లేదంటే సమీపంలో ఉన్న నివాసాల నుంచి కూడా అనుమతితో సరఫరా తీసుకునే వీలుందన్నారు. ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ కొక్కీలు తగిలించడం, ఇతరత్రా అక్రమంగా విద్యుత్‌ను వాడితే అపరాధ రుసుము విధించడంతో పాటు తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లైన్‌మెన్, ఏఈ, ఏడీఈ, డీఈలను సంప్రదిస్తే విద్యుత్ సరఫరా, ఇతరత్రా జాగ్రత్తలపై అవసరమైన చర్యలు, అలాగే ఫోన్ నంబర్లు కూడా ఇస్తారని తెలిపారు. మంటపాలకు విద్యుత్ సరఫరా చేసే సమయంలో స్టాండర్డ్ సర్వీసు వైర్లు ఉపయోగించాలన్నారు. ఎటువంటి జాయింట్లు ఉండకూడదన్నారు. ఫీజు కటౌట్లు, మంటలు ఆర్పడానికి అవసరమైన సామగ్రి (ఫైర్ ఎక్స్‌టెన్యుడసర్) అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎక్కువ విద్యుత్ ఖర్చు అయ్యే సోడియం వెపర్ లైట్లు కాకుండా ఎల్‌ఈడీ లేదా సీఎస్‌ఎల్ బల్బులు వాడితే మేలన్నారు. పెద్ద పెద్ద మంటపాల నిర్వాహకులు ఎలక్ట్రీషియన్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

వివరాలకు 08554-276567, 08554-272213, లేదంటే 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

శింగనమల చెరువులో నిమజ్జనం

• చెరువును పరిశీలించిన అధికారుల బృందం

అనంతపురం సెంట్రల్: హెచ్చెల్సీకి నీరు విడుదల ఆలస్యమైన నేపథ్యంలో ఈ సారి వినాయక నిమజ్జనం జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న శింగనమల చెరువులో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 22న సాక్షిలో 'నిమజ్జనం... ఓ విఘ్నం శీర్షికన వినాయక నిమజ్జన వేడుకల్లో భక్తులకు నెలకొన్న ఆందోళనలపై కథనం వెలువడిన విషయం విధితమే. అప్పటి వరకూ హెచ్చెల్సీకి నీళ్లు వస్తాయేమోననే భావనలో ఉన్న జిల్లా యంత్రాంగం సాక్షి కథనంలో మేల్కొంది. ఈ నేపథ్యంలోనే బుధవారం సాయంత్రం వినాయక ఉత్సవ సమితి అధ్యక్షులు, మేయర్ స్వరూపతో కూడిన బృందం శింగనమల చెరువును పరిశీలించింది. ప్రస్తుతం చెరువులో 4 అడుగుల మేర నీరు ఉండడంతో రెండు ప్రదేశాల్లో నిమజ్జనం వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. రెండు క్రేన్‌ల సాయంతో వినాయకులను నిమజ్జనం చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ మలోల, నగరపాలక సంస్థ కమిషనర్ మూర్తి, డీఎస్పీ మల్లికార్జునవర్మ, వినాయక ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పరుచూరి రమేష్, బీఎస్‌ఎన్‌ఎల్ శ్రీనా, లలిత్‌కుమార్, కృష్ణకుమార్, నాగన్న పాల్గొన్నారు.



శింగనమల చెరువును పరిశీలించేందుకు వస్తున్న మేయర్, అధికారులు

పర్యావరణ పరిరక్షణలో సాక్షి సైతం

ప్రజాహిత కార్యక్రమాల్లో ఎప్పుడూ సామాన్యుల పక్షాన నిలిచే 'సాక్షి' మీడియా పర్యావరణ హితానికి తనవంతు కృషి చేస్తోంది. వాడవాడలా మట్టి వినాయక విగ్రహాలు కొలువుదీర్చేలా ప్రజలను చైతన్యవంతం చేస్తోంది. "మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..మట్టి గణేశునికి జేజేలు పలుకుదాం" అంటూ 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'సెల్ఫీగణేశా'కు విశేష స్పందన లభిస్తోంది. కేవలం నాలుగు మంచి మాటలకు పరిమితం కాకుండా మట్టిమేలు తలపెట్టిన వారికి మంచి బహుమతులందిస్తూ ప్రోత్సహిస్తోంది. పర్యావరణానికి హాని కల్గించే "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు..మట్టి విగ్రహాలే ముద్దు" అంటూ 'సాక్షి' సాగిస్తున్న ఉద్యమం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది.



ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

⇨ చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

⇨ నిర్వాహకులకు జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పిలుపు



అనంతపురం సెంట్రల్:

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గణేష్ మంటపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మంటపాల నిర్వాహకులకు పిలుపునిచ్చారు. చవితి పర్వదిన వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల మనోభావాలు, భక్తి భావానికి ఆటంకం కలగకుండా ఉంటూనే వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుకోకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. సంబంధిత పోలీసు అధికారులు తప్పనిసరిగా ఆయా ప్రాంతాలను సందర్శించాలన్నారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. గాలి, వర్షాలకు మంటపాలు కూలిపోకుండా విద్యుదాఘాతాలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు సూచనలు చేయాలన్నారు. భక్తి భావనకు విరుద్ధమైన చర్యలు, జూదం, రికార్డు డ్యాన్సులాంటి కార్యకలాపాలు చేపట్టరాదని హెచ్చరించారు. రాజకీయ ప్రసంగాలు, వివాదాలకు తావివ్వరాదని, మంటపాల వద్ద పేలుడు పదార్థాలు ఉంచరాదని సూచించారు. విద్యుత్ సరఫరా విషయంలో సంబంధిత అధికారుల అనుమతులు పొందాలని, షార్టు సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మంటపాల పరిసరాల్లో ఏదైనా ఘటన జరిగినా, జరిగే అవకాశాలున్నా వెంటనే డయల్ 100, 9989819191 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.